Reg No. 1118. విడిపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Monday, 7-6-43 No. 56

ఇటలీ నౌకాకేంద్రాలపై విమానదాడులు

లండను, జూను 7: —

స్టాక్‌హోంవార్త: స్వీడిష్ జాతీయులు కోంవకరాన్ని భారీ నెయ్యటం ఉత్తమమని కోంటూని స్వీడిష్ రాయబార కార్యాలయంవారు హితవు నిచ్చినట్లుగ స్వీడన పత్రిక కోం విలేఖరి వార్తవల్ల తెలుస్తోంది.

ఇటలీ స్థావరదళ సంసిద్ధత

కొద్ది నోటీసులో యుద్ధంలో పాల్గొనటానికి ఇటలీ నౌకాదళం సిద్ధం గావుండాలని ఉత్తరువులు జారీచేయబడినట్లు ఆది వారం రాత్రి మంరాకో రేడియో చెప్పింది. విమాన దాడులు జరుగవని అంతకన్న క్రేమప్రదేశాలకు కార్మికులు జారిపోతే కోర్టు మార్షల్ చెయ్యబడగలరని ముస్సోలినీ హెచ్చరించాడట. జనరల్ పరియాని, ఆల్బేనియా గవర్నరు కోస్తారక్షణ పర్యవేక్షణచేసివచ్చినట్లు.

అక్షరాజ్యాల పాట్లు

మధ్యధరాలోని దీవులకు సైనికులను, సరంజామాను చేరవెయ్యవలెనని అక్షరాజ్యాల పడేపాట్లు వర్ణించరానివనీ అందు వాళ్లు విఫలులు అవుతున్నారని రాయిటరు విలేఖరి వ్రాస్తున్నాడు.

పాంటిలేరియాపై బాంబులు

పాంటిలేరియాపై తీవ్రంగాను పునఃపునః దాడులు జరిగినవని నిన్నటి ఇటలీ ప్రభుత్వ ప్రకటన తెలుపుతోంది. స్పెయిన్‌పైనా కార్సికా రాష్ట్రంలోని ఇతరప్రదేశాలపైన జరిగిన దాడులవల్ల నష్టాలు కలిగినవని నూరా సదరు ప్రకటన చెపుతోంది.

నావల ముంపు

ఏజీయను సముద్రములో మిత్రవిమానాలు శత్రునౌకల పని పట్టించినవి. అందువల్ల స్టాంబిలీయా దీవిలోని ఒక రేవులోని రెండు నౌకలు శుక్ర, శనివారాలలో ముంచబడినవనీ, లెరకాస్ దీవిలో ఒక స్టీమ్రు నష్టపరుపబడిందనీ మధ్యప్రాచ్య ప్రకటన తెలుపుతోంది. కటానియా నౌకాశ్రయముపై మిత్రవిమానాలు శుక్రవారము రాత్రి దాడి జరిపెను. మిత్రవిమాన మొకటి తిరిగి రాలేదు.

స్పెజియాపై దాడి

లా స్పెజియా అనే ఇటలీ నౌకా కేంద్రాన్ని యుద్ధనౌకా లున్నచోట మిత్రవిమానాలు బహు సంరంభంతో దాడిచేసినవి. ఇంగు త్రిబను నుంచీ, ఉత్తర ఆఫ్రికా నుంచీ రూపొందించిన విమానాలు కలసి పని చేసినవి. సెలా పరిపేయుగోల్లో ఇక్కడ కిరి ఆరోపారివాడి. నేపిల్స్‌పైదాడి జరిగిన రోజున 350 చేలటన్నుల బాంబులు ముంటిని ఇక్కడ వాచిపెట్టారు.

అందువల్ల పైదాడి ప్రత్యేకంగా ఆలోచించి జరుపబడింది. విటారియో 1941 లో బరాంటేపద్ద నిష్ప్రయోజనమైనదిగ కలుపబడెను. విటారియోగతిగూడా అటులే అయెను. మిగిలిన రెండువిటారియోక్లాసు నైన ఇంపెరో, రోమా.

నివరాలు

స్పెజియాపై శనివారం దాడిజరిపినపుడు మిత్రవిమానాలు దాడులపై వేసినబాంబులు క్రేలినవి, పెద్దగుంటలు లేచినవి. పాంటెరోమానీపద్ద నౌకలపైనా, పాంటెలేరియాపైనా సార్డీనీయాలోని విమానాశ్రయాలపైనా దాడిజరిగెను.

ఆరు శత్రువిమానములు నాశన మొనర్చబడెను. మనవి మూడు కనిపించుటలేదు. శనివారంనాడు పాంటిలేరియాపైన సరద్రంపైనుంచి నౌకలు కాల్చెను.

మిత్రరాజ్యాల కేమీ ఇందువల్ల నష్టం కలుగలేదు. జూన్ 1 వ తేదీ రాత్రి శత్రుకాన్వాయి నష్టపరచెను. ఇందు బ్రిటిషు నౌక జర్విస్, క్వీన్ ఆఫ్ గ్రీస్ డిస్ట్రాయరు ఇందు పాల్గొనెను. అని ఆఫ్రికానుంచి వెలువడిన మిత్రరాజ్యప్రకటన తెలుపుతోంది.

స్పెజియా జినోవాకు ఆగ్నేయంగా 50 మైళ్ల దూరంలోవుంది. అది దానిపై ఆరునిమిషాల దాడిలో 100 విమానాలు మిత్రరాజ్యాలవి పాల్గొనెను ఆఫ్రికానుంచి ఇటలీలో ఉత్తరానున్న మూరపట్టణాన్ని కొట్ట గలదని ఇందువల్ల స్పష్టతకమైంది. 850 అడుగుల నష్టకరక ఒకటి ఇక్కడ ముంచబడెను. కర్మాగారాలపై బాంబులు వెయ్యబడెను. సార్డీనియాలో మూస్సెరటీమీద బాంబులు వెయ్యబడెను. ఇందు శత్రువిమానాలు నాల్గు కూల్చబడెను.

ఇక్కడ విమానాశ్రయంలో ఉండిన 20 లో 12 విమానాలు, భవనాలు దాడిలో దెబ్బతిన్నవి.

ఐరోపాపై దండయాత్ర నేడో-రేపో

అమెరికా రేడియోవ్యాఖ్యాత ప్రచారం

న్యూయార్కు, జూను 7:—

ఐరోపాపై దండయాత్రకు సుముహూర్తం వచ్చింది. అది నేడో రేపో గాని ఎక్కువ దూరంలేదు." అనే అభిప్రాయాన్ని ప్రజలలో కలుగజేస్తూ, అమెరికాయందంతటా, రేడియోవ్యాఖ్యాత లిపుడు ప్రసంగాలు ప్రారంభించారు.

మధ్యాధరాలో అక్షరాజ్యాల దీవులపై దండయాత్ర అచిరకాలంలోనే సాగింపబడునదే విషయం అందరకూ కనుపిస్తున్నది. కాని అంతకంటె ఎక్కువ వివరాలను ఎవరూ చెప్పగల్గుటలేదు.

ఇవటి ప్రజలు మాత్రం ఐరోపాఖండ భూభాగంమీద పెద్దయెత్తున సేనల దింపడానికి ఇంకా కాలం పరిపక్వం కాలేదని అనుకుంటున్నారు.

లండను, జూను 7: —

12 జర్మను విమానాలు ఇంగ్లాండు ఆగ్నేయకోస్తాలో నౌక పట్టణమును యీవాళ మధ్యాహ్నం బాంబుచేసెను. అనేక బాంబులు దీని ప్రదేశాలలో పడెను. అయితే కొన్నిమాత్రం కార్మికుల నివాసములపై పడెను. కొన్నియిండ్లు నాశనమయ్యెను. అగ్నికలు చెలరేగినవి.

లండనులో చర్చిలు

యుద్ధం విషమఘట్టం త్వరలో ప్రారంభం

లండన్, జూను 6: —

చర్చిలు ప్రధాని పునరాగమనం త్వరలోనే యూరోపుందు యుద్ధం విషమఘట్టం యొక్క ప్రారంభానికి సూచనమని బ్రిటిషు పత్రికలు అభిప్రాయం జేసి వ్రాయన్నవి.

మిత్రదేశాలు రష్యా తో డ్వాటు తో యూరోపునందు హిట్లరుసైన్యాలను ఓడింపగల్గి ఆసియాలో జపానీయుల దెబ్బకొనుటకై సహాయం పంపి అచ్చటి శత్రువును కూడా జయించగలగునని యిపుడు రాజకీయవేత్తలు అభిప్రాయపడుచున్నారు. వాషింగటను ఉత్తరాధికారులలో జరిగిన నిర్ణయాల ఫలము రాబోవు యుద్ధ చర్యలవల్ల విదితమగును. శత్రువులు దేశరక్షణగా లొంగుట తప్ప వేరే మార్గము వారికి యుండదని న్యూస్ క్రానికలు పత్రిక వ్రాసెను. చర్చిలుగారు జిబ్రాల్టరులో దిగినపుడే చర్య కార్యక్రమము సిద్ధమై యుండెను.

బ్రిటిషు మంత్రివర్గ సమావేశ ప్రాముఖ్యం

వాషింగ్టను ఆర్జియక్సులో జరిగిన యుద్ధ నిర్ణయములను వెంటనే ఆమోదించవలెనని చర్చిలుగారు కోరుటచేతనే ఇంత శీఘ్రముగా బ్రిటిషు మంత్రివర్గము సమావేశమయ్యెనని అమెరికను లనుకొనిరి.

బ్రిటిషు మంత్రివర్గ సమావేశము

చర్చిలుగారు బ్రిటనుకు సమీపించిన తర్వాత బ్రిటిషుపైలటు విమానములకు అపకతి తెలిసి వారి విమానమును వెంటబెట్టుకొనివచ్చెను. చర్చిలుగారు రాగానే వారి రాకకు సంతసము తెలుపుచూ త్వరలో బ్రిటిషు మంత్రివర్గము సమావేశమయ్యెను.

వెంటనే యూరోపుపై దండయాత్ర?

న్యూయార్కు, జూను 6: —

చర్చిలుగారు లండను చేరుట, యూరోపుపై దండయాత్ర ప్రారంభమునకు సూచనయని న్యూయార్కు పోస్టు న్యూయార్కు సన్ అను అమెరికను పత్రికలు వ్రాసినవి.

లండను, జూన్ 6: —

పార్లమెంటు కామన్సుసభ కూడ సమావేశమై మొట్టమొదట నోటీసు చర్చిలుగారు ప్రసంగింతురు.

ఇరాక్ రాజ్యాంగ సంక్షోభం

లండను, జూను 7: —

ఇరాక్ రాజ్యాంగ సంక్షోభం ఇప్పుడు ఉత్తరించినట్లు కనుపించుచున్నది. ఇరాక్ ప్రధాని నూరీ పాషా రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. ఆయన స్థానమందు ఆయన మిత్రుడు సాదిక్ అల్ బాజాన్ ప్రధాని అగుట సంభవించినట్లు తెలుస్తోంది.

Reg No. 1118. విడిపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Monday, 7-6-43 No. 56

అరైంటైనా కొత్తప్రభుత్వం

అమెరికా అనుకూలవైఖరి

బోనస్ అయర్సులో ప్రశాంత పరిస్థితులు

న్యూయార్కు, జూను 7:—

జనరల్ రామిరెజ్ కొత్తప్రభుత్వం ఈక్రింది వారలవుతారని తెలుస్తోంది.

వైస్ ప్రెసిడెంటు అడ్మిరల్ సాబోట్యూలో. మంత్రులు: రేరో అడ్మిరల్ పెగంగోస్టోర్మి (దేశాంగం) జనరల్ డీగో మాసన్ (వ్యవసాయం) జనరల్ మాల్టి నెజ్ (విదేశాంగం) జనరల్ కిస్తారిని (పబ్లిక్ వర్క్సు) జోస్ మారియోరోసా (ఆర్థికశాఖ) పెనిరోమ్యూలో (నౌకాదళం) మారేస్ కాబ్రారాన్ (న్యాయశాఖ) వాల్ జనరల్ పెడ్రోలామిజ్.

కొత్త ప్రభుత్వప్రకటనలు

కొత్తప్రభుత్వము లేపు ప్రమాణము స్వీకరిస్తుంది. అప్పుడు రాయబారులవద్ద పిలిచి తన విదేశాంగ విధానాన్ని మార్చివేస్తాను. ఈ ప్రకటన రాయబారులతోనే పోలీసు రాజ్యాలు జనరలు రామిరెజ్ అధికారాన్ని అంగీకరిస్తాయని అనుకుంటున్నారు.

ఇతరరాజ్యాల వైఖరి

అర్జెంటైనా కొత్త ప్రభుత్వవైఖరి ఎట్లా ఉంటుందో చూద్దామని, సంయుక్తరాష్ట్రాలు ఇతర అమెరికన్ ప్రభుత్వాలు కాయచూస్తున్నట్లు బోనస్ అయిర్సువార్తలు తెలుపుతున్నాయి. లాటిన్ అమెరికన్ రాజ్యాల రాజ్యాంగవేత్తలు గతరాత్రి చిలియన్ రాయబారియొరలాస్కీ గారియిండ్లో సభచేసినట్టిం నారు. తమము ప్రభుత్వాలవారు ఈ కొత్త ప్రభుత్వాన్ని ఆమోదించేపూర్వం వీరివైఖరి చూచి వ్యవహరిద్దామనుకొన్నారు.

బ్రిటిషు రాయబారి

బోనస్ అయిర్సులోని బ్రిటిషు రాయబారి ఆర్. హెచ్. పాడోగారు కొత్త ప్రభుత్వ యుద్ధమంత్రి రామిరెజ్ గారితో చాలసేపు నిన్న సంభాషించారు.

సరిహద్దు రాజ్యాల సంబంధం

పొలిమేరరాజ్యాలు, ఇతర రాజ్యాలు కొత్త ప్రభుత్వవైఖరి తెలిసిందాకా తమ నిర్ణయాలు ఆగుతారని మాంటెవిడియో వార్త గూడా చెపుతోంది సాధ్యమైనంతవరకు కొత్తప్రభుత్వం తటస్థవైఖరి అవలంబించవచ్చును. ఈ విప్లవ సందర్భంలో కమ్యూనిస్టు కార్యక్రమంలోనం కరపత్రాలు వగైరా పంచిపెట్టి ఉబలాటపడేవాళ్లను అరెస్టు చెయ్యవలసిందిగ పోలీసు పెద్ద అధికారి ఉత్తర్వు నిచ్చాడు.

బోనస్ అయిర్స్ పరిస్థితులు

శుక్రవారంనుంచీ బోనస్ అయిర్సుప్రాంతం తగినంత ప్రశాంతంగా ఉంది. అయితే కొన్ని మోటార్లను జనం తగలబెట్టారు. పట్టణంపైకి రాసన్ ముట్టడి వల్ల బయట పోరాటంలో 27 మంది చనిపోయారు. 87 గాయపడ్డారు. ప్రజలు మిలిటరీ విప్లవాన్ని హర్షించారు. పోలీసులు యథావిధిగా పనులు నిర్వహించుకుంటున్నారు. శుక్రవారంరాత్రి నగరంప్రశాంతంగా ఉంది. రాత్రి అల్లా పున్నపువ్వులా వెన్నెల కాస్తున్నా విద్యుద్దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. పత్రికలు వివరాలు వక్రంగా ప్రకటించాయి. శాస్త్రయుక్తంగా ప్రవర్తించాలని ఒక పత్రిక, క్రమంగా ప్రజాస్వామ్యపద్ధతి పాలనకు కొత్త ప్రభుత్వం రావాలని ఇంకోపత్రిక వ్రాస్తున్నాయి.

రేడియో ప్రకటన

రాజీనామాపై కాస్టిలోగారు సంతకం పెట్టడంవల్ల ఆయన స్వతంత్రాన్ని ఏమీ అడ్డుకోలేదనీ, శాంతి భద్రతలు స్థిరంగా మారుతుదనీ జనరల్ రాసన్ గారి సంతకంతో ఒక ప్రకటన వెలువడినట్లు బోనస్ అయిర్సు రేడియో చెప్పింది.

పౌర, సైనిక వ్యవహారాలకు సర్వమూ కంట్రోలులోకి కొత్త ప్రభుత్వం తెచ్చుకోగలుగుతోంది. లాప్లాటా వద్దకు నౌకాదళం వస్తోంది. అర్జెంటైనా దేశంలో అంతా క్రమంగా జరిగిపోతోంది.

ఎన్నికలు

ఎన్నికలు జరపటానికి సమయం వచ్చిందని కొత్తప్రభుత్వం గుర్తించాలనీ, పీర్లు అంగీకరించడానికి సిద్ధమైంది అంటే చెప్పలేమని, ప్రజాస్వామ్య పద్ధతులు మీకుఎంతవరకు అవసరమైనవో చూచి గాని చెప్పలేమని, అయితే మీకు మిత్రరాజ్యాలతోనే ఉంటారని న్యూయార్కునుంచి రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

అమెరికా వైఖరి

కొత్తప్రభుత్వం కొన్నినిబంధనలకలో బతికనే అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వాధికారులు గుర్తిస్తారని శనివారం రాత్రి తెలిసింది. ఉభయులకు మేలుకలుగుటవల్ల ఇది జరిగిన్నా వాళ్లు చేసేస్తారని అనధికారులంటున్నారు. అయితే రామిరెజ్ కంట్రోలులో కీ వ్యవహారాలు తెచ్చి, శాస్త్రపద్ధతిని పరిపాలన నెరపవలసి ఉంది. ఇదిగాక అంతర్జాతీయ విషయాలను పాటించాలి. ఇవంతా పూర్తి అయితే గాని అమెరికా ఏమీ చెయ్యలేదు. వాషింగ్టనులోని అర్జెంటైనా రాయబారి ఎస్పిల్ గారు కాస్టిలో గారిచే నియుక్తిపొందినా, ప్రజాస్వామ్యంలో తమకు విశ్వాసాన్ని చెల్లడిస్తూ ఉండటంవల్ల ఆయన పదవికి రాజీనామా రాదనుకుంటున్నారు.

ఆశ్చర్యం

అమెరికన్ అధికారుల కీమార్పు ఆశ్చర్యాన్ని కలుగచేసింది. వైట్‌హౌస్‌వారు గాని స్టేటుడిపార్టుమెంటువారుగాని దీనిపై అభిప్రాయాన్ని చెప్పలేదు. ఇంకా నాకా, సైనిక పౌరవర్గాల్లో కాస్టిలో విదేశాంగ విధానాన్ని హర్షించేవాళ్లు లేకపోలేదనీ, పీర్ల సంఖ్య క్రమంగా తగ్గుతోందనీ ఇక్కడి వారివిశ్వాసం. పాతవిదేశాంగ మంత్రి టొనాజోగారు తటస్థవైఖరే మంచిదని గుర్తించి కాస్టిలోను వదలిపోయారు. ఈమధ్య కొత్త ప్రభుత్వానికి మద్దత్తు నివ్వటం గమనించదగింది. అమెరికా వైఖరి అదివరకే తెలుపబడి ఉండటంవల్ల యిప్పుడు ఏమీ తొందరపడదు తెలుస్తోంది.

రాజీనామా వివరము

"నా రాజీనామాను మిలిటరీ అధికారులకు అప్పజెప్పుతున్నాను" అని అధ్యక్షుడు కాస్టిలో వ్రాశాడు.

ఉత్తరకొరలీనాలో విమానదాడి హెచ్చరిక

ఆవిమానం మిత్రవిమానమే యని తెలిసెను

న్యూయార్కు, జూను 6:—

శనివారంనాడు ఉత్తర కొరలీనాలో ఎల్మింగ్టన్ రక్షణదళంవారు విమానదాడి హెచ్చరిక చేసినట్లును, అపుడు అమెరికను విమానాలు వెంటనే చర్యకు గడంగెననియు బ్రిగేడియరు జనరలు గ్రెగ్ ఓబార్కన్ గారు ప్రకటించిరి. పోతే తెలియని ఏదో విమానం కన్పించినదియనీ, తరువాత అది మిత్రవిమానమే యని తెలిసిందనియు జేరొక ప్రకటన తెలిపెను.

అరబ్బీనులో పహారాచర్యలు

బర్మాలో శత్రుస్థావరాలపై బాంబులు

న్యూఢిల్లీ, జూను 6:—

అరబ్బీనులో పెట్టనేనలు ముఖ్యంగా న్యూంగ్డా బుతిడాంగు ప్రాంతంలో గస్తీ చర్యలు మాత్రమే సాగిస్తున్నదని ఇండియా సమిష్టి యుద్ధకార్యాలయ ప్రకటన తెలిపెను.

రెండుమూడు రోజుల క్రితం మన పహారాదళ మొకటి తమకంటె ఎక్కువ సంఖ్యాబలం గల శత్రుదళమును మాండ్డా సమీపమున నెదుర్కొనెను. మన పహారాదళం తను కేమీ నష్టంలేకుండా 5 గురు శత్రుసైనికులను చంపి అనేకమందిని గాయపరచెను.

నిన్న జూను 5 వ తేదీన ఆర్. ఏ యఫ్ బాంబర్లు పోరాట విమానాల సహాయంతో వెళ్లి బుతిడాంగువద్ద గిడ్డంగులను నదిలో పడవలను బాంబుచేసెను. బాంబులు లక్ష్యానికు సూటిగా తగిలెను. కొన్ని విమానాలు మయూరెనిన్నలాపై విహరిస్తూ కంతెనలను పడవలను ఒక స్టీమరును నష్టపరచెను

ఇతర విమానాలు కోంగాంగ్‌లో శత్రువిమానాలపై దెబ్బతీసి దెబ్బతీశాయి.

మన విమానాలన్నీ భద్రముగా తిరిగి వచ్చెను.

అమెరికను విమానదాడులు

అమెరికను విమానాలు జూను 5 వ తేదీన బర్మాలో మొదటివారు పట్టిమోత్తరమున 6 పైళ్లలో గల ఆగానువంతలి రైల్వే గోడ్లను గిడ్డంగులను బాంబుచేసెను. బాంబులన్నీ లక్ష్యానికు తగిలెను. అన్నివిమానాలు భద్రముగా తిరిగివచ్చెను.

లండను, జూను 6:—

ఇండియానుండి బర్మాపై వచ్చి దాడులు చేస్తున్న విఖ్యాత ఆర్. ఏ. యఫ్ విమాన దళాలు త్వరలో 10 లక్షల పౌనల బాంబులు పడవేయుటయు వెయ్యిమారులు విహారాలు జరుపుటయు పూర్తి చేయగలవని విమాన మంత్రివర్గప్రకటన తెలుపుచున్నది.

పసిఫికుయుద్ధవ్యూహం

కర్టిను ప్రసంగం

సిడ్నీ, జూను 6:—

ఆస్ట్రేలియా ప్రధాని కర్టిన్‌గారు నేడు న్యూసౌత్ వేల్సు కార్మికసభలో ప్రసంగిస్తూ—నైరుతి పసిఫిక్ యుద్ధరంగాలపై కావలసిన సహాయమునంతను గాంచుటకు వాషింగ్టను అధికారులు పూర్తిగా మొగ్గిరని వెల్లడించెను.

మొదట హిట్లరు నోడించాలని నిర్ణయించుకోవడంవలన, జపానుపై వెంటనే పెద్ద దండయాత్రలు సాగించడానికి వీలులేకుండా వుంది. అందుచే ప్రస్తుతం మనం, పసిఫిక్‌లో జపాను ఆక్రమించుకొనిన దీవులపై బలమును కేంద్రీకరించుకొని, అర్థచంద్రాకారముగ నెలకొల్పుకొనియున్న వెలుపలి ప్రాకారాలను అక్కడకూడ భేదించుకొని, గోపలికిపోవచ్చునని పోవాలి. దీనికి సైనిక నౌకాబలాలతోబాటు చాల విమానసహాయమగూడ గావలెను. శత్రువుల నీవిధంగా, ఆస్ట్రేలియాకు చేరి అందుబాటుదూరంలో నంచి చెమకపడ కొట్టివేసినపిదప, తదితిట్టయులలో ఆస్ట్రేలియాకి పూర్తిగ మిత్రకేంద్రముగ నొనర్చుకొని, శత్రులపై దండయాత్రను సాగింపవచ్చు.

పిమ్మట కార్మికసభవారు, కర్టిన్ మంత్రివర్గవిధానాన్ని ఆమోదించు తీర్మానమును, ఆత్యధిక సంఖ్యాకబలముతో ఆమోదించిరి.

జపానుపై విమానదాడులు ప్రయోజనంలేదు

"జపానుపై యుద్ధం సాగించాలంటే, ముఖ్యంగా నౌకాబలమే కావాలి." సండే టైమ్సు (లండను) నందు నౌకాబలిత్వం, జపానుపై యుద్ధవ్యూహమును చర్చిస్తూ పై విధంగా వ్రాశాడు. "జపానుపై కేవలం విమానదాడులు సాగించినంత మాత్రాన అంత ప్రయోజనంలేదు. ఏమైనా ఫలితం వుండాలంటే బర్మాను ఆక్రమించుకొనిన బర్మాకోడ్డుమీదుగా చైనాకు సహాయం పంపి, చైనానుండి జపానును పూర్తిగా నడలగొట్టాలి. లేకపోతే ఆస్ట్రేలియానుండి ఉత్తరంగా నౌకావిమానబలాలతో చొచ్చుకొనివచ్చి దక్షిణ పసిఫిక్ దీవులనుండి జపానును పూర్తిగా తుడిచివేయాలి. దీనికి నౌకా, విమానదళాలు, భూసైన్యాలుగూడ పూర్తిగా కావాలి. అక్కడనుండి ఆసియా ఖండ తూర్పుతీరాలవరకు జపానుకు సముద్రంలో కాలుపెట్టడానికి వీలులేకుండా చెయ్యాలి పై రెండేళ్లలో కొండవ్యూహమే ఎక్కువ లాభకరమైనది."

జపాను వుద్దేశాలు-అడ్మిరల్ నిమిట్జు సంగతి

పసిఫిక్ సముద్రమున అమెరికను నౌకాదళాధిపతియగు అడ్మిరల్ నిమిట్జుగారు ఇనబుకు కాలిఫోర్నియా యందలి బిర్కిలే నగరమున కరుదెంచెను. పత్రికా విలేఖరి వారిని ప్రశ్నింపగా, జపానుకు "కడగండ్లను మంత్రాంగము" కొరకు తా నిచటకు వచ్చియుంటి నని నిమిట్జుగారు చెల్లడించిరి.

స్వీడన్ భయపడుచున్నదా?

ప్రధానమంత్రిప్రసంగము

లండను, జూను 6 —

"సంగ్రామం భీషణమైన కొలదీ, స్వీడనకు ప్రమాదం అధిక మగుచుండి. స్వీడను ప్రధానమంత్రి హాన్సాన్ గారు టురెబ్రం దుపన్యసిస్తూ, స్వీడిషు ప్రజలకు పై విధంగా హెచ్చరించారు. ప్రపంచ పరిస్థితు లెల్లా మారినా, స్వీడిషు ప్రజలుమాత్రం శాంతినే కోరుచు తటస్థంగా వుండాలనే గాడంగా వాంఛించుచున్నారు. దాని నమలపరించియే స్వీడిషు ప్రభుత్వ వైఖరి నిర్ణయమవుతుంది. తమ స్వాతంత్ర్యాన్ని నిలుపుకొంటూ తటస్థాన్ని సంరక్షించుకోడానికి స్వీడను తన సైనికబలాన్ని సమీకరించుకొని సిద్ధంగా వుంటున్నది" అని హాన్సాన్ గారన్నారు.

రిజర్వు సైనికుల సమీకరణ

స్వీడను ప్రభుత్వం చాల మంది రిజర్వు సైనికులను వెంటనే పిల్చి పటాలాలో చేరవలసినదని ఉత్తరువు గావించినది. స్వీడను నౌకాదళ సైనిక విన్యాసాల కోసం ఈ సేవను సమీకరిస్తున్నదనీ, అంతే గాని, అంతర్జాతీయ పరిస్థితులలో మార్పులవల్ల కాదనీ జర్మను విలేఖరులు వెలుపుచున్నారు.

బెజవాడలో రేషనింగు

బెజవాడ, జూను 7 —

నిన్నటినుంచి బెజవాడ మ్యునిసిపలు సరిహద్దులలో బియ్యం దుకాణాలను యేర్పరిచారు. సేలకు 15 రూపాయిలకు మించని ఆదాయంగల నీద కుటుంబాలవారు ఈ దుకాణాలలో బియ్యమును కొనడానికి వారికి రేషనింగు కార్డులను యిస్తున్నారు. (ప్ర. వి)

పసిఫిక్ సముద్రమున మిత్రరాజ్యముల కిపుడు బలవత్తరమగు నౌకా విమాన సైనిక దళములు గలవనియు తమకు గావలసిన ఆయుధసామగ్రి సరిగనే అందుచున్నదనియు నిమిట్జుగారు నుడివిరి.

జపాను ఇపుడు పసిఫిక్‌లో కేవలం దబ్బుకాచుకొనే వుద్దేశంలో మాత్రమే వుంది. ఇదివరకు ఆక్రమించుకొనిన వానిని రక్షించుకోడమే వారి వుద్దేశం. అయితే ఈ యుద్ధకాలాన్ని సద్వినియోగంచుకొని రెండవ జట్టున చైనాపై విరరిదెబ్బతీసి శిథిలం చేయాలనుకుంటున్నది. కనుక జపానును నిర్మూలించడానికి మనకు చైనా సహాయం అవసరం. కనుక మన మిత్రమయిన చైనాకు అవసరమగు సహాయమంతా చేయవలసివుంది. మనం జపానునౌకాదళాన్ని శిథిలంచేస్తేచాలదు. జపాను సామ్రాజ్యాన్నంతా నిర్మూలంచెయ్యాలి అని నిమిట్జుగారన్నారు.

రాష్ట్రాలలో మిత్రమంత్రివర్గాలు

బొంబాయి, జూను 7:—

బొంబాయి రాష్ట్రంలోకూడా మిశ్రమ మంత్రివర్గమును యేర్పరచడమునకు బొంబాయిశాసనసభలలో కాంగ్రెసుతో సంబంధములేని అన్నిపార్టీలవారున్ను ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెసుపార్టీవారు తప్ప తక్కిన అన్నిపార్టీలవారున్ను మంత్రివర్గమునకు అనుకూలమైన పక్షంలో చేరతారని దారిలోనుంచి ప్రయత్నం చేస్తున్నారు. వారిలో ప్రధానులు కావలసినవారని పూనానుండి ఒక విలేఖరి వ్రాసిన లేఖ యీవాళ బొంబాయి క్రానికలు పత్రికలో వుంది

సంయుక్తరాష్ట్రాలలో

లఖ్నో, జూను 7:—

సంయుక్తరాష్ట్రాలలో కూడా మిశ్రమ మంత్రివర్గమును యేర్పరచడమును గురించి రాష్ట్రీయ హిందూమహాసభ నాయకులన్నారు. రాష్ట్రీయ ముస్లీలీగు నాయకులున్నారు యిప్పటికీ సంభాషణలను జరుపుతున్నారు గవర్నరు యిప్పుడు నయినిటాలులో వున్నాడు. మిశ్రమమంత్రివర్గమును ఏర్పరచడమును గురించి యీ నాయకులలో ఎవరున్ను యిప్పటివరకున్ను గవర్నరుతో మాట్లాడలేదని తెలిసింది. ప్రతిసంవత్సరమున్ను వేసవికాలంలో గవర్నరు నయినిటాలులోనే వుంటాడు.

రాయలసీమ క్షామనివారణనిధి స్థాపన

ఆంధ్రమహాసభ కార్యవర్గ తీర్మానము

బెజవాడ, జూన్ 7:—

నార్ల వేంకటేశ్వరరావుగారి అధ్యక్షతక్రింద ఈవాళ బెజవాడలో రామమోహన గ్రంథాలయంలోని హాలులో ఆంధ్రమహాసభ కార్యసంఘ సమావేశం ప్రారంభమయింది.

కాటకంవల్ల మిక్కిలి అధికమైన కష్టాలకు గురిఅవుతూవున్న రాయలసీమలోని ప్రజలకు వెంటనే సహాయంచేసి వారికష్టాలను తొలగించడమును గురించే సభలో మిక్కిలి హెచ్చుసేపు సభ్యులు చర్చించారు.

రాయలసీమలో కార్యసంఘ సమావేశం

జూలైనెల మొదటివారంలో రాయలసీమలో ఒక కేంద్రస్థానంలో మళ్లీ కార్యసంఘసభ జరుగుతుంది. రాయలసీమలో కాటకనివారణ నిమిత్తం పనులుజరుగుతున్న ప్రాంతాలలో సంచారంచేసి ఒక నివేదికను యీ నెలాఖరులోగా కార్యసంఘంవారికి పంపడానికి ఒక సద్భావ సూచకసంఘమును రాయలసీమకు పంపుటకు చివరకు సభవారు నిశ్చయించారు.

ప్రత్యేక ఆహ్వానాలు

ఆంధ్ర కమ్యునిస్టుపార్టీ కార్యదర్శి పత్తిపంద్ర రాజేశ్వరరావు, ఆంధ్ర రైతుసభ కార్యదర్శి నంబూరి ప్రసాదరావు ఆంధ్ర రైతుసభ అధ్యక్షుడు కడియాల గోపాలరావుగార్లు రాయలసీమలో కాటకంవల్ల ప్రజలకు కలుగుతూవున్న యిబ్బందులను తొలగించడానికి యిప్పుడు చేస్తూవున్న పనులను కార్యసంఘువారికి తెలియజేసేందుకు కార్యసంఘసభకు రావలసిందని కార్యసంఘంవారు వీరికి నుద్దరించి ప్రత్యేకముగా ఆహ్వానించారు.

సభకు వచ్చిన సభ్యులు

ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి తెన్నేటి విశ్వనాథం, యు. పంచాంగి శేషయ్యరావు, జి. నేనుబాబురావు, లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కోటూరి లక్ష్మీపతి, నార్ల వేంకటేశ్వరరావు, బెజవాడ మ్యునిసిపలు సంఘం అధ్యక్షులు రావూరిపాలెం డి. గోవిందరాజులు వాయుడు ఉపాధ్యక్షుడు ఎం. నారాయణ కర్మగార్లు మొదలైనవారు సభకువచ్చారు.

రాయలసీమ క్షామబాధ నివారణనిధి

ఆంధ్రమహాసభ అధ్యక్షులు సర్ విజయగారు రాయలసీమ క్షామబాధనివారణనిధికి తమ మొదటి విరాళంగా రు 1001 రూపాయికి చెక్కు పంపించారు. సర్ విజయగారు జూలైనెల మొదటివారంలోనే రాయలసీమలో సంచారము ప్రారంభిస్తారు, అని సభలో ప్రధాన కార్యదర్శి చెప్పారు.

క్షామబాధ నివారణనిధికి ధనమును సమకూర్చుటకు ఒక ప్రధానసంఘమును యేర్పరచడానికి సభవారు నిశ్చయించారు. అన్ని రాజకీయ పక్షముల నాయకులను అధికమైన పనుకు బడికలవారిని కొందరిని యీ సంఘంలో సభ్యులనుగా నియమిస్తారు మరికొంతమందిని యీ సంఘంలో సభ్యులుగా నియమించి డానికి సర్ విజయగారికి అధికారం యిచ్చారు.

మహాసభ వార్షిక సమావేశం

1943 సెప్టెంబరు నెల మొదటివారంలోనో రెండవ వారంలోనో బల్లారిలో ఆంధ్రమహాసభ వార్షిక సమావేశాలు ప్రారంభమవుతాయి. ఈ సభలనుగురించి త్వరలోనే కార్యదర్శి సర్ విజయగారు నిర్ధారణగా ఒక ప్రకటన చేస్తారు.

గవర్నరు అనుమతిని కోరాలి

ఈ వార్షిక సభను రాజమండ్రిలో నా కుండా మరెక్కడనైనా జరపవలెనన్నా కూడా మళ్లీ గవర్నరు అనుమతిని కోరకతప్పదనిన్ని దానిని గురించి మదరాసు గవర్నరుగారున్ను సర్ విజయగారికిన్నీ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయనిన్ని బళారిలో సభలు జరుపడానికి గవర్నరు అంగీకరించకపోవుననిన్నీ తెలిసింది.

సర్ విజయగారి ప్రతినిధి

సర్ విజయగారి కార్యదర్శి పులిగడ్డ వేంకటసుబ్బారావుగారు కాకినాడ నుంచి ప్రత్యేకంగా ఈ సభనిమిత్తం బెజవాడ వచ్చారు వీరిచేత సర్ విజయగారి ప్రతినిధిగా హాజరైనారు.

రైలుబళ్లలో సౌకర్యాలు

రాయలసీమలో ఇప్పుడు కరువుబట్టి గాన ఆంధ్రదేశంలో ధాన్యం బియ్యం మొదలైనవి అమ్మకానికున్న పల్లెలనుంచి వాటిని అతిక్రమంగా రాయలసీమకు పంపడానికి రైల్వేవారు ఏర్పాటుచేసారు రైలుబళ్లలో పట్టుయిచేసి లాభ మేర్పాటుచేయవలెనని కోరుతూ తీర్మానం చేయడమైనది (ప్రత్యేకవిలేఖరి)

EDUCATIONAL

THE CHILDREN'S GARDEN SCHOOL "Sumanas", Edward Elliots Rd., Mylapore RE-OPENS June 21st Kindergarten & School Depts. with Telugu & Tamil Sections. Boarding arrangements.
V. N. & ELLEN SHARMA, Principals.

వేలం నోటీసులు

శ్రీవిజయనగరం ఎస్టేటు, జామి తాలూకా యిలాకా ధర్మవరం గ్రామం తా॥ సర్వే నం. 29/4 & 7, సర్వే 427, సుమారు యా. 16-50 లు మెట్టుభూమి, డిటో తాలూకా యిలాకా తాండ్రిగ్రామం తా॥సర్వే 50/c & I సుమారు యా. 9-00లు గల మెట్టుభూమిన్ని, సాసహాక్కు, నజరానాకు తే 17-6-43 దిని నం. 3 లకు విజయనగరం కోటలో బహిరంగముగా యాలం వేయబడును.

(సం.) కె. యన్. అనంతరామన్,
ఐ. సి. ఎస్. ఎస్టేటు కలెక్టరు.

విజయనగరం ఎస్టేటు యిలాఖా విజయనగరం తాలూకా ఎ. బి. తాలూకాలోని యీ దిగువ నోటీసు కాబడిన గ్రామములలోని బంజరుసానుకు నజరానాకు తే 17-6-43 దిని విజయనగరం కోటలో బహిరంగముగా వేలం వేయబడును.

1. దుల్యావ గ్రామం సర్వే 26/A ఎ 56-74 పల్లం; డిటో సర్వే 38B డిటో 10-82 పల్లం.
2. గైయితుల చోడవరం సర్వే 70 70-17 మెట్ట.
(3) చోడమ్మ అగ్రహారం సర్వే 3m 58-18; మెట్ట; డిటో సర్వే 1/A 11-87 మెట్ట.
4. శేరకల్లవల్స, కిట్టుబత్తి, నెలివాడ గ్రామములలోని సుమారు 100-00 మెట్ట.

కావలయు భోగట్టాకు తాలూ అమీనుగారికిగాని ఎస్టేటు కలెక్టరు వారికిగాని వ్రాయవలెను.

(సం) కె. ఎన్. అనంతరామన్,
ఐ. సి. ఎస్. ఎస్టేటు కలెక్టరు.

అమ్మకం

దిగువ తెలిపిన డి. సి. 220 వోల్టు ఫ్యానులు వెంటనే అమ్మకమునకు సిద్ధముగా నున్నవి. 14 సీలింగ్ ఫ్యానులు 54" స్వీప్-రెగ్యులేటర్లతో. 3 టేబిల్ ఫ్యానులు 12" బ్లేడ్లు. అన్నీ మంచిస్థితిలోనుండి బాగా పనిచేయుచున్నవి. కోరినవారికి ఖరీదులు తెలియజేయబడును. వివరములకు: కే.సి.పి లిమిటెడ్., వుయ్యూరు, (కృష్ణాజిల్లా).

వేలము

భీమునిపట్నం తాలూకాడెవు వలస గ్రామం సర్వేనెంబర్లు 2, 5, 3, 30/A3, 73 సుమారు 242 ఎకరములు బంజరుభూములు మెట్టుసాగుకు 16-6-43 తేదీని భీమునిపట్నం మకాంలో నజరానాకు వేలం చేయబడును. కావలయు భోగట్టాకు తాలూ అమీనుగారికిగాని యెస్టేటు కలెక్టరువారికిగాని వ్రాసికొనవచ్చును.

(సం) కె. ఎన్. అనంతరామన్,
ఐ. సి. ఎస్., యెస్టేటు కలెక్టరు

టెండరు నోటీసు

రావెల పంచాయతీబోర్డు ఆఫీసు

పంచాయతీబోర్డు రూరలు డిస్పెన్సరీకి 1943-44 సంవత్సరమునకు కావలసిన మూలికలు రసపత్తులు వగైరా సప్లయికిగాను సీల్డుటెండర్లు వేయబడిన టెండర్లు 21-6-43 తేదీ సాయంత్రం 6 గంటలవరకు పోస్టుద్వారాగాని స్వయముగా గాని తీసుకొనబడును. టెండరువరతులువగైరా వివరములకు రు 2 లు పంపిన పొందగలరు. పదరుసొమ్ము యెస్టిమేటు సంవర్ధములోను వాపసు చేయబడదు.

(సం) వలేటి పెదనరసింహయ్య,
ప్రెసిడెంటు, గ్రామపంచాయతీబోర్డు,
రావెల (పోస్టు) (Via) గుంటూరు 2-6-43

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు
రాజమండ్రి
ప్రకటన

ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది.

ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

గంటలపంచాంగం

స్వభాను నం॥ జ్యేష్ఠ శు॥ పంచమి
1943 నం॥ జూన్ 8 మంగళవారం
మం॥ సం ఉ 12-27 ఆ శే 1-31 వర్జ్య
మ 1-5 ల 2-51 కు.
శు॥ షష్ఠి జూన్ 9 బుధవారం
బు॥ సం మ 2-19 మఘ రా 3 54 వర్జ్య
మ 2-42 ల 4-28 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ జ్యేష్ఠ శు॥ చవితి
సోమవారము

నూతన మంత్రివర్గాలు?

కాంగ్రెసు మంత్రివర్గాల పదభ్రష్టతకు కారకులైనప్పటికీ, అధ్వయిజర్లతో చిరకాలం దేశాన్ని పాలించటం ప్రభుత్వంవారికిష్టం లేనట్టుతోస్తుంది. నామమాత్రంగా వైనా ప్రజాప్రతినిధుల సహకారం లేకుండా, ప్రధాన రాష్ట్రాల పరిపాలన యావత్తూ అధికార వర్గంచేతనే నిర్వహించబడటం బ్రిటిషుప్రభుత్వానికి కలవంపులుగా తోచి వుండవచ్చు. కాబట్టి కాంగ్రెసువారు భారీజేసిన మంత్రిపదవుల్లో, ఏవుపాయంచేతనైనా, తక్కినవారిని చాదుకొల్పి, వారిపేరుతో తమయిచ్ఛవచ్చినట్టు పరిపాలనను సాగించటానికి ప్రభుత్వంవారు భగీరథప్రయత్నాలు చేస్తూ వుండటంలో ఆశ్చర్యం లేదు. అంతేకాదు; సాధ్యమైనంత వరకు పదరాష్ట్రాల్లో కాంగ్రెసేతర మంత్రివర్గాలను స్థాపించి, కాంగ్రెసువారు ప్రజాప్రతినిధులు కారనీ, భారతప్రజావిశ్వాసాన్ని కోల్పోయినారనీ ప్రపంచాన్ని నంచించవలెనని కూడా ప్రభుత్వవారి సంకల్పం కావచ్చు. ఇందుకు ముస్లింలీగువున్నూ, లీగు నాయకుడైన జిన్నా సాహేబుగారున్నూ ప్రభుత్వంవారికి సమయానుకూలంగా సాయపడు తున్నారు. ముసల్మానులు అధికసంఖ్యాకులుగల బెంగాలు, సింధు, పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రాల్లో గవర్నరులకు మ్మకివల్ల ముస్లింలీగువారు సంయుక్తమంత్రివర్గాల నేర్పరచ గలిగారు. అంతటితో ఆగక, హిందువులు అధికసంఖ్యాకులుగా వుండే రాష్ట్రాల్లో కూడా ఈ అన్వేషణ ప్రారంభమైంది. బీహారులో మాజీ ప్రధాని శ్రీకృష్ణసిన్హాగారు మంత్రివర్గనిర్మాణానికాను నానాతంటాలుపడుతున్నారు. బీహారు శాసనసభలో కాంగ్రెసువారు, తక్కిన ఏ వొక్క పక్షంకంటే కూడా అధికసంఖ్యాకులై వుండటమే కాకుండా, కాంగ్రెసేతరులు యావన్మంది ఏకమైనప్పటికీ వారికంటె కాంగ్రెసువారే బలాఢ్యులై వున్నారు. కాంగ్రెసుపక్షంలో ఏ విధమైన చీలికలు గాని పొడమూపలేదనీ, కాంగ్రెసువారి ఏకమత్యం చెక్కుచెదరలేదనీ బీహారు కాంగ్రెసు శాసనసభ్యులైన శ్రీ హెచ్. బి. చంద్రగారు ప్రకటిస్తున్నారు. కాంగ్రెసువారికి నాటికీ అధికసంఖ్యాకులై యుండటమూనస్‌గారు గానీ, తదితరులు గానీ బీహారులో మంత్రివర్గాన్ని ఏ విధంగా సృష్టించగలరో వూహించలేకుండా వున్నారు. కాని, బెంగాలులో ఫజులుల్ హక్కు మంత్రివర్గం యొక్క పతనం ఏ విధంగా సాధింపబడిందో, ఆ స్థానే నజీముద్దీన్ మంత్రివర్గం ఏ తీరున ప్రతిష్ఠించబడిందో పరికించి నట్లయితే, అధికారవర్గం అక్రమ విధానానికీ, అశాస్త్రీయ ప్రవర్తనకూ వాడిగట్టిన పక్షంలో బీహారులో వైనా పేరు కొక మంత్రివర్గం ప్రతిష్ఠింప బడటం అసంభవం కాకపోవచ్చు. ఐతే బీహారు గవర్నరు గారిట్టి అక్రమ ప్రవర్తనకు పాల్పడరని ఆశిస్తున్నాము.

మద్రాసులోకూడా కాంగ్రెసువారు మనహాయించి మంత్రివర్గాన్ని నిర్మించటానికి కొన్ని ఆలోచనలు జరిగినవి. హిందూ మహాసభా నాయకుడైన డాక్టరు పి. పరదరాజులునాయుడుగారీ విషయమై ముస్లింలీగు నాయకులతో సంప్రదించినట్టున్నా, గవర్నరుతో కూడా ఆలోచించినట్టూ ఆమధ్య విన్నాము. నిన్న ప్రకటించబడిన భారత శాసనసభా ఎన్నికఫలితం డాక్టరు పరదరాజులు నాయుడుగారికేగాక, మంత్రివర్గ నిర్మాణోత్సాహులైన తదితర కాంగ్రెసేతర ప్రముఖులందరకూ కనువిప్పయి వుండక తప్పదు. అజ్ఞాతవాసం అనుభవిస్తున్నప్పటికీ, దేశం కాంగ్రెసు పక్షమే అవలంబించి వున్నదనీ ప్రభుత్వ విధానాన్ని ఆమోదించటం లేదనీ, ఈ యెన్నికవల్ల సువిదితం కాలేదా? ప్రభుత్వంవారు ఇంతటవైనా కండ్లుతెరచి, కాంగ్రెసును కూలతోనే యత్నాలు విరమించుకొని, కాంగ్రెసువారితో సయోధానానికి ప్రయత్నిస్తారా?

ఎందుకింత భయం?

సుప్రసిద్ధ అమెరికన్ పత్రికారచయిత యైన లూయీ ఫిషరుగారు భారతదేశ మంతా పర్యటన చేశాడు. అధికారుల ఆదరణను పొందాడు. రాజప్రతినిధితో విందారగించాడు. సైనికాధికారుల్తో సంభాషించాడు. ప్రభుత్వం యొక్క, ప్రజలయొక్క స్థితిగతులను యావత్తూ ప్రత్యక్షంగా చూచి, గ్రహించాడు. తాను కనినవి, గ్రహించినదానిని ఉన్నదున్నట్టు అమెరికా వాడికీ, తద్వారా యావత్ప్రపంచానికీ ప్రకటించ సాగాడు. ఫిషర్‌గారు చేసిన మహాపరాధ మిది. అంతటితో, అధికారుల ఆదరణకూ, అతిథ్యానికీ ఒకప్పుడంతగా పాత్రుడైన ఫిషరుగారు హఠాత్తుగ హరి విశ్వాసానికి దూరుడైనాడు. లూయి ఫిషరుగారు ఇండియాను గురించి ఏమి రాసినా, ఏమి మాట్లాడినా భారత ప్రభుత్వంవారి పరిశీలనకు గురికాందే భారతదేశపు పత్రికలలో ఎక్కడా ప్రచురణ కాకూడదని ప్రభుత్వంవారు నిషేధించారు. ఫిషరుగారివంటి ఒక్క వ్యక్తి రాతలకు బ్రిటిషుప్రభుత్వం ఇంత హడలిపోవటం వింతకాదూ? ఎంతటి అసహాయ శూరుడైనా అకలంకమైన చరిత్ర లేనివాడు సత్యప్రకటనకు జడియటం సహజమే!

ఫ్రెంచి యువకులు సేనలో చేరవలెను

ఫ్రాన్సులో లావాల్ ఉత్తరువు

లండను, జూన్ 6:—

ఫ్రాన్సునందలి 1942 సంవత్సరపు సైనికదళములకు సంబంధించినవారందరును జెంటనే సమీకరింపబడుదురని లావాల్‌గారు ప్రకటించిరి.

లావాల్‌గారు పైప్రకటన గావిస్తూ ఇట్లనుడివిరి: ఫ్రాన్సు ప్రభుత్వము తానుతానుగ స్థిష్టమగు చున్న బాధ్యతల వహించియున్నది. సైనిక, విమానదళాల సహాయము లేకుండ ఈ పని నిర్వహించగల్గుట ఇంచుమించు అసాధ్యముగనున్నది. ఫ్రాన్సు పరాజయ ఫలితములనుండి కాపాడి, తొల్లింటి సామ్రాజ్యమున కను గుణముగ భవిష్యత్తును నుస్థిరపరచవలసి భారము మనపై నున్నది. అందుకుగాను 1942 సం॥ పు తరగతి సైనికుల నందర జెంటనేవచ్చి పటాలములలో చేరవలసినదని ఉత్తరువు చేయుటకు నిశ్చయించుకొంటిని. ఈ యుత్తరువును తప్పించుకొనప్రయత్నించి లాభము లేదు. అట్లు ప్రయత్నించినవారిమీదను వారి కుటుంబములపైనను గూడ తీవ్రమగు చర్యలు గైకొనబడును. ఏప్రిలు 1 నుండి జూలై 1 వ తేదీలోగా 250 వేల శాస్త్రికులు జర్మనీకి పోవలసియున్నది. క్రిందటిసారి నేను హిట్లరును గూడినపుడు మరి కొన్ని సప్లయిలనుగూడ వారడిగినవిషయము నిజమే. కాని హిట్లరు ఇటాలియను విదేశాంగ మంత్రియునుగూడి ఫ్రాన్సు యెడల చాల సానుభూతిని కనపరచిరి. బదోపాను ముంచుకొనివచ్చుచున్నా బోల్షివిజమును ప్రతిఘటించు విషయములను మేమపుడు సమగ్రముగ చర్చించితిమి. అని లావాల్‌గారు నుడివిరి.

తప్పు:

సోవియటు విమాన సంరంభం

తుదిదెబ్బకై జర్మనులు టైగరు టాంకులను చేర్చుచున్నారు

మాస్కో, జూన్ 6:—

ఆదివారంరాత్రి వెలువడిన సోవియటు ప్రకటన యిట్లు దెలుపుచున్నది. జూను 6 వ తేదీని యుద్ధరంగాలలో ఎట్టి మార్పు లేకుండెను.

జూను 5 వ తేదీతో అంతమైన వారమందు విమానయుద్ధాలలో 752 జర్మను విమానాలు జాతిమొత్తపడెను. ఈ కార్యములో మన విమానపక్షు శతఘ్నులు కూడా తోడ్పడెను. అదేకాలమున నష్టమైన సోవియటు విమానాలసంఖ్య 212.

ఒక అనుబంధప్రకటన యిట్లు దెలిపెను. మధ్యరంగంలో సోవియటు రక్షణలను చొచ్చుకొనిపోవుటకు యత్నించిన జర్మనుల కాడి తిరుగగొట్టబడెను. జర్మనులు ఆత్మలమున ఉపసంహరించిరి. ఇదియందక్షిణమున ఒక సోవియటుదళము ఒక పెద్ద శత్రుధీరణిని నాశంచేసి కొందరు జర్మనులను బాతమార్చెను. సోవియటుస్కౌట్లు జర్మను కందకాలలో ప్రవేశించి 100 మంది జర్మనులను చంపి కొంత సామగ్రిని పట్టుకొనిరి.

యూక్రేనులో గొరిల్లాలు కొందరు యుద్ధరంగానికి వెళ్లి ఒక జర్మనుమిలిటరీ ప్రేయిమను పట్టాలనుండి క్రింద పడగొట్టిరి.

క్యూబాన్‌లో మరుకెన పోరాటం

క్యూబాన్ ప్రదేశంలో పోరాటం ప్రజ్వరిల్లి సాగుతున్నట్లు ఆదివారంనాటి జర్మను ప్రకటన దెలిపెను.

విఫలమైన జర్మనుతిరుగుదాడులు

మాస్కో, జూను 6:—

సేవస్కు ప్రాంతంలో జర్మనులు విఫలముగా తిరుగుదాడులు సాగించినట్లు సోవియటు అనుబంధప్రకటన దెలుపుచున్నది. సోవియటుసైన్యము తమ స్థావరములను బలముగా కాపాడుకొనుచున్నారు. 700 జర్మనులు చంపబడిరి. బల్జాల్ యూకు దక్షిణమున సోవియటు దళ ఒక జర్మను పదాతిదళమును విక్కూల్మల మొనర్చెను.

లెనిన్‌గ్రాదు రంగంలో సోవియటు దళాలు 100 మందికిపైగా శత్రుసైనికులను అధీనపర్చను హతమార్చెను. సోవియటు వైమానికులు 22 జర్మను విమానాలను క్రిందికి కూల్చిరి.

కీవు ప్రాంతంలో గొరిల్లాలు ఒక జర్మను శిబిరంపై దాడిగావించి 15 జర్మనులను జంపిరి. జూను 5 వ తేదీని సోవియటు విమానదళము 30 జర్మను లారీలను ఒక మందుసామగ్రి గిడ్డంగిని మూడు పెట్రోలు గిడ్డంగులను నాశంచేసెను. ఆసేక సైనిక శైళ్లను తునుపెట్టెను.

తుదిదెబ్బకు జర్మనుల సన్నాహాలు

మాస్కోలోని రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు దెలుపుచున్నాడు.

1000 మైళ్ల తూర్పు యుద్ధరంగంలో జర్మనులకడపటి సారిపెద్దఎత్తుగా విజృంభించుటకు తమ పెద్ద టైగరు టాంకులను విశేషముగా అన్నిచోట్లలో చేర్చి సిద్ధంగా నుంచుకున్నారు.

ట్యూనీసియాలో యీ కొప్ప విజయమేమీ సంపాదించక పోయిన యీ టాంకులపై జర్మనులు గొప్పఆశలు పెట్టుకొనియున్నారు.

ఈ రకం కొన్ని టాంకులను యిప్పటికే సోవియటుసేనలు వశపరచుకొన్నవని రెడ్ స్టార్ పత్రిక దెలుపుచున్నది. అయినను యిట్టిరకంటాంకులను జర్మనులు రష్యాలో యింతవరకు అతి కొద్దిగానే వాడియున్నారనియు రాబోవు విజృంభణ సమయమున వాడుటకుగాను వాటిని ఉపయోగించక జర్మనులు ఉంచుకొని యున్నట్లును నమ్మబడుచున్నది.

ఫిన్లాండుకు జర్మనుదళాల రాక

ఫిన్లాండు సైనికుల నుస్తులలో జర్మను సైనికదళాలు ఫిన్లాండుకు వస్తున్నవి.

ఇచాంగ్‌లో అగ్నిజ్వాలలు

రెండువైపులనుండి చైనాసేనల ముట్టడి

జపానునాయకుల ఆందోళన

చుంకింగు, జూన్ 6:—

ఇచాంగు కేవుపట్టణ మంతయూ అగ్నిజ్వాలల కాహుతి యగుచున్నదని, యుద్ధరంగమునందుండి ఇపుడే వచ్చినవార్తలు దెలుపుచున్నవి. చైనాసేన లిపుడు నదికి రెండువైపులనుండియుగూడ ఇచాంగును ముట్టడించి, ప్రాకారముల బ్రద్దలుకొట్టుచున్నవి. ఇచాంగునుండి— హాంకోనగరమునకు గల రహదారిని చైనాసేన లిదివరకే చాలచోట్ల ఆక్రమించుకొనినవి. ఈ విధముగ ముట్టడింపబడిన ఇచాంగుపట్టణమును, మారుపేరుములతో నగర మధ్యభాగమున ప్రవేశించిన చైనీయులు మందుగుండు గిడ్డంగులను ప్రేల్చి వేయుటచే అంతయు అల్లకల్లోలముగ నున్నది. చైనాసేనలు ఆకస్మికముగ శత్రుస్థావరముల పైబడి, ఇచాంగునకు ఎదుట యాంగ్‌ట్సీనది దక్షిణ తీరమున గల చాంగ్యాంగు నుండి, వాయవ్యమున గల టంగ్‌టింగ్ పరిసరములకును గల దుర్గముల నన్నిటిని గూడ ఆక్రమించుకొనిరి.

ఉత్తర హూనాన్‌లో యెల్లోనది దక్షిణముగ లూయాంగు ప్రాంతముపై జపాను విమానములు నిన్న చాల ప్రదేశములపై బాంబులు సాగించినవి.

ఇటూకోటపై విమానదాడి

చైనా విమానదళం నిన్న ఇటూకోటపై భయంకరమగు విమానబాంబులు సాగించింది దానిఫలితంగా ఇంకా ఆ దుర్గములోనున్న జపానుసేన అమితముగ నష్టపడినది. జపానుసేన లిపుడు, చిన్నచిన్న సంపులుగానే ఇటూనుండి తప్పించుకొని పారిపోవడానికి ప్రయత్నిస్తున్నారు. చైనాసేన లచటినుండి ఇంకా తూర్పుగ చొచ్చుకొని పోయి 'జేరికో' పట్టణమును ఆక్రమించుకొనినవి యాంగుట్సీనదికి ఆవలియొడ్డును చేరిన చైనాసేనలు, హంకోనగరమునకు వాయవ్యమున్న టోపి, యక్ మెంను పట్టణముల నెరుపుచున్నవి.

జపాను అధికారుల ఆందోళన

జపానుసేనలకు గల్గిన బ్రహ్మాండమగు నీ పరాజయమును సరించి రాయిటరు విలేఖరి యిటుల దెలుపుచున్నాడు:— ఈ యుద్ధమున చైనాసేనలు, మంచి విమానదళ రక్షణతో పోరాడి శత్రుల పూర్తిగ నిర్జించెను. దీనిఫలితముగ 150 వేల జపానుసేనయందు సుమారు 30 వేల వరకును హతమైనది. జపానులీ దండయాత్రలో చుంకింగ్‌ను ఆక్రమించుట కుద్దేశించియుండెను. యాంగ్‌ట్సీ దక్షిణమునగల కోటల నాక్రమించుటయే వారి యుద్ధోద్దేశమై యుండును. జపానుసేనలీ యుద్ధంలో పరాజయమందినా, చైనీయులకు గూడ చాల నష్టం కలుగకపోలేదు చైనీయు లెంతోకాలంగా చేర్చిపెట్టుకొనియున్న యుద్ధసామగ్రిలో చాలభాగము ఈ పోరాటములో కళ్ళయి పోయినది. తిరిగి ఇంత సామగ్రి తయారు చేసుకోవడం కష్టసాధ్యమైన పని కాని విమానదళ సహాయము వుంటే చైనాసేనలు జపానీయుల నెంతకులభంగా నిర్మూలింపగలవో ఈపోరాటము వలన వెల్లడిఅయినది.

ఈ విషయాలను గుర్తించి జపాను సైనికనాయకులు చాల ఆందోళన పడుచున్నారు.

జర్మనీలో విమానదాడుల నష్టాలు

చాలాకష్టముగ నున్నవని గోబెల్సు అంగీకరించెను

బర్లిన్, జూన్ 6:—

జర్మను ప్రచార కార్యదర్శి డాక్టరు గోబెల్సుగారు శనివారమునాడు స్వాధీన స్వాభావ్యస్థానం దుపన్యసిస్తూ గత ఫిబ్రవరి మాసమున జర్మను ప్రభుత్వం సంపూర్ణ సమరసన్నాహాలను ప్రారంభించినప్పటినుండి ఇంతవరకు 35 లక్షలమంది ప్రజలు కొత్తగా పనులలోనికి వచ్చిచేరిరని తెలిపిరి.

విమానదాడులు

జర్మనీపై ఇపుడు బ్రిటిషు విమానదళం సాగిస్తున్న దాడులకు తగిన ప్రతీకారం జరిపితీరెదము అని గోబెల్సుగారు వాగ్దానమొనర్చిరి. కాని ఈలోగా బ్రిటిషు విమానదాడులలో నష్టపడిన వారికందరకు తోడ్పడవలెనని గోరిరి. జర్మను విమానాలిప్పుడు ఇంగ్లాండుపై దాడులను రానురాను అధికంచేస్తున్నవి. అయినా యుద్ధబాధితమగు ప్రాంతాలలో ప్రజలస్థితి చాలా కష్టంగానేవుంది.

రష్యా యుద్ధం

రష్యారంగమును గురించి, గోబెల్సుగారు మాట్లాడుతూ తూర్పు రంగమున జర్మను సైనికనాయకుల యుద్ధవ్యూహమును గురించి చేసేమీ ఇపుడు చెప్పటానికి వీలు లేదు ఎంత అగ్రహకారణం కన్పించబడినా కూడ సైనికశాస్త్రాలను జూరతస్త్రాల నిపుణేశుత్రం బయటపెట్టదలచుకోలేదు, అని అన్నారు.

పరిశ్రమలకు ప్రభుత్వ సహాయము

సర్. విశ్వేశ్వరయ్యగారి సూచనలు

బెంగుళూరు, జూన్ 5:—

పరిశ్రమలను వృద్ధిచేయుటకు ప్రజాసంస్థయొక్కటి యుండవలసిన ఆవశ్యకతను విపరీతమగు నేటిసాయంకాలము మైసూరు ఛేంబర్ ఆఫ్ కామర్సుసభలో సర్ ఎమ్. విశ్వేశ్వరయ్యగారిట్లు చెప్పిరి:—

దేశరక్షణ కవసరమగు యంత్రములను తయారుచేయుటకు పరిశ్రమలు అవసరము. పరిశ్రమలమూలకముగా సరుకులు ఉత్పత్తి కానిచో వాణిజ్య జీవనమే జరగజాలదు. కావున జాతీయప్రభుత్వం తరువాత భారతప్రజల కత్యంత ప్రాముఖ్యము వహించునని పరిశ్రమలే.

పరిశ్రమలవల్ల లాభము

పెద్ద పరిశ్రమలలోను, లాభదాయకమగు పబ్లిక్ వర్కులలోను ఒక వేయికోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టుచో ప్రతి సంవత్సరము వేయికోట్ల రూపాయల సరుకు ఉత్పత్తి యగును. ఒక్క తాతా ఇనుము, ఉక్కు, కంపెనీ గత సంవత్సరము 18 కోట్ల రూపాయల సరుకును ఉత్పత్తి చేసెను.

ఇప్పుడు పారిశ్రామికశాఖ ఇండియా ప్రభుత్వమునందొక ప్రత్యేకశాఖ కానున్నది. ప్రత్యేకముగా నొక కార్యనిర్వాహక సభ్యుడీ శాఖను పరిపాలించుచున్నాడు. ఈ శాఖవారు పెద్ద పరిశ్రమలకు వెంటనే అభిమానము చూపుటవసరము. దీనితోబాటు ఒక గొప్ప పారిశ్రామికుని యధ్యక్షతన 'ఎకనమిక్ కౌన్సిలు లేక డెవలప్ మెంటు కమిషను' యేర్పరుచుట గూడ అవసరము.

ఆహారపదార్థముల కొరత

ఇప్పుడు దేశములో ఆహారపదార్థముల కొరత విశేషముగా నున్నది. ప్రజలకి చాలినంత ఆహారము, బట్టలేకున్నది. నామమాత్రపు తోడ్పాటుతో ప్రజల కష్టములు కొంతవరకు తగ్గును. ఈ కారణముచేత, ప్రజలకు విశ్వాసపాత్రులైన వర్తకులతోను, పారిశ్రామికులతోను కూడిన చిన్న ఉపసంఘములచేత నవసరించి ప్రభుత్వమువారు వ్యవహరింపవలెను.

బీవరిడ్జి ప్లాను

బ్రిటిషుప్రజల సాంఘికభద్రతకై సర్ విలియమ్ బీవరిడ్జిగారొక ప్రణాళికను తయారుచేసిరి. ప్రస్తుత ప్రభుత్వపద్ధతియందలి గొప్ప లోపములు తొలగువరకు యిట్టి ప్రణాళికలు భారతదేశమున కెంతమాత్రము ఉపకరింపవు.

మిల్లులకు విత్తునూనెలు

మద్రాసు, జూన్ 5:—

యంత్రాలను సాధుకరిగేటట్లు చేయుటకుపయోగించు నూనెలలో మట్టినూనె (లూబ్రికేటింగు ఆయిలు) లకు బదులు విత్తునూనెల నుపయోగించు పరిశోధన ఒక పెద్దయంత్రాలయంలో జరుపబడెను. అనగా రోజుకి 22 గంటలు యంత్రాలు తిరుగుతూవుంటాయి. అట్టిచోట కి నెలలుపాటు యంత్రభాగాలకు విత్తునూనెలు పూసినయెడల బాగుగానే పనిజరిగెను. అదివరకు 95 పార్టుల మట్టి నూనెలకు 5 పార్టులవిత్తునూనెల వాడుచుండిన యంత్రాలయంలో యిపుడు 40 పార్టుల మట్టినూనెకు 60 పార్టులు విత్తునూనెలు వాడుచున్నారు ఇదివరలు పరిశ్రమలశాఖ డైరక్టరుని కనుక్కోవచ్చును.

సంస్కృతతరగతులు తీసివేయరు

గుంటూరుజిల్లాబోర్డు స్పెషలాఫీసరుగారు తమ పరిపాలనక్రింద నున్న పాఠశాలలందు సంస్కృత తరగతులను తీసివేయడం విషయము, పండితులకు ఉద్యోగం చాలించివట్లు నోటీసులు యిచ్చినట్లు, తరువాత ప్రభుత్వం ఉత్తరువు వచ్చువరకు వేచియున్నట్లు లోగడ వార్త ప్రకటింపబడెను.

ఈ సూచనకు విద్యాశాఖ డైరక్టరుగారంగీకరించలేదనియు, రాష్ట్ర ప్రభుత్వంవారుగూడ అంగీకరింపలేదనియు రూఢిగ తెలియుచున్నది.

అన్నామలై విశ్వవిద్యాలయం పట్ట సవరణ

అన్నామలై విశ్వవిద్యాలయంలో నుష్టం వచ్చినవారిని విద్యార్థులుగ చేర్చుకొనుటకు లేనివారిని నిరాకరించుటకును విశ్వవిద్యాలయమునకు అధికారమిచ్చుచును అకడెమికు కౌన్సిలును ఎన్నికచేయుటకును తగినట్లుగా చట్టమును సవరించుటకు అధికారులు తలపెట్టినట్లు తెలియుచున్నది. ఈ మార్పులు యీ సంవత్సరంలోనే అమలు జరుపబడును.

నీలాంబూరు చెరువుకి రూ 1,07,000

సస్యాభివృద్ధి కార్యక్రమమును అనుసరించి ప్రభుత్వమువారు కోయంబుత్తూరు జిల్లా పల్లడము తాలూకా నీలాంబూరు చెరువు మరమ్మత్తునకు రూ 1,07,000 మంజూరు చేసిరి. రయితులు యిందుకను ఖర్చులో రూ 25000 యిచ్చుకొనుటకును, ఎకరానికి రూ 8 నీటి తీరువా యిచ్చుకొనుటకు అంగీకరించిరని తెలుపబడెను.

స్వతంత్ర ఫ్రాంసుస్థితి

డిగాల్ సేనాని ప్రసంగం

అల్జీర్సు, జూను 6:—

ఇతరులు తమ దాస్యమును త్రెంచియాయని ఫ్రాంసు కోరదు. వారెంత అత్యంతమిత్రులైన సరే. ఒకరి దయాధర్మబిచ్చాలుగాని, విరాళాలుగాని ఫ్రాంసు కోరటంలేదు స్వశక్తిగల స్వాతంత్ర్యాన్ని సాధిస్తాం దానివల్లనే వాల్లరి రిపబ్లిక్‌ను స్థాపిస్తాం అని డిగాల్ సేనాని ఇవాళ జరిగిన పైనిక ప్రదర్శనంలో చెప్పాడు.

ఇప్పటుండే జాస్యవిమోచనసంఘం విప్లవవేళ రక్షణసంఘంగా మారుతుంది. దీని సభ్యులంతా రక్షణసంఘ సభ్యులుగా వ్యవహరిస్తారు. వీళ్లకు కమిజరీ లంటారు. డిగాల్ సేనాని 'శాల్లరరిపబ్లిక్' అని తన ప్రసంగంలో ఎత్తటంతోటే అప్పుడే ఫ్రాన్సుభావి రాజ్యాంగవిధాన నిర్మాణ ప్రారంభమైయుండవచ్చును. అయితే లండనులోనూ వాషింగటన్‌లో ఉండే రాయబారులకు యాక్టివైన వ్యక్తులకోసం అన్వేషణ చేస్తున్నారు కొత్తపరిపాలనకు మంచి అంగబలం అవసరమై ఉంది అని రాయిటరు విలేఖరి వ్రాస్తున్నాడు.

జర్మనీకి విరుద్ధంగా యూదేతరు అజ్ఞాతంగా ప్రచారం సాగించినారని 47 వేల పరాయిప్రజలు ఉరికంబాలపాలయ్యారు. 20 వేలమంది ప్రవాసశిక్ష నవభవిస్తున్నారని 'దికంబాట్' అనే విప్లవపత్రిక వార్తప్రకారం తెలుస్తోంది.

ఇప్పుడు ఫ్రాంసుకు పుష్టితక్కువైందనీ లేకపోద్దై లైలంఇంజనులు వందలకొలది లారీలు నాశనముచేయబడినవనీ, జర్మనుసోల్జర్లు కోహాలు పెట్టుగా దండింపబడుచున్నవనీ శత్రుపైనికులు చాలా కష్టంపైన కోజులు గడుపుతున్నారని వ్రాస్తోంది.

విద్యార్థులకు ఉచిత వేతనములకు రు. 1,00,000 లు

కీ॥ శే॥ రావుసాహెబ్ ఆదుర్తి రామారావుగారి భూరివిరాళం

గవర్నమెంటు వ్యవసాయ శాఖాధికారిగా పనిచేసి విరమించుకొనిన కీ. శే. రావుసాహెబ్ ఆదుర్తి రామారావుగారు తమ రూపాయలు విలువచేయు తమ సగటు స్థితిని యావత్తును విద్యార్థుల కుచిత వేతనముల క్రింద వినియోగించునట్లు విల్లు వ్రాసియుండిరి.

ఈ విల్లువ్రాయుటకు పూర్వమే శ్రీ రామారావుగారు తమ యావత్తు భూస్థితిని గూడ విక్రయపోషణకే దానము చేసియుండిరి. ఈ దానమందు దెస్కవభాగము బందరు ఆంధ్రజాతీయ కళాశాలకును, ఆలమూరు మిడిల్ స్కూలునకును చెందినవి ఇట్లు తమ ఐశ్వర్య సంబంధముల వదలుకొని శ్రీ రామారావుగారు 1921 సం॥ న కాలగతియై జీవిత శేషము పదేండ్లు విశ్వేశ్వరుని సాన్నిధ్యమున ప్రశాంతముగ జీవించుచున్నారని తెలిసినది.

కీ॥ శే॥ శ్రీ రామారావుగారు శుక్లయజుశ్శాఖ బ్రాహ్మణులు. ఈ శాఖవారికే వీరి విద్యా వేతనములు వర్తించును. వేతనము కీసికొను చున్నంతకాలము విద్యార్థి ఆవివాహితుడై యుండవలెను. ఉచితవేతనములు సాధారణముగా విద్యార్థి జీతములకు సరిపోవును. పైకిరచ్చు విద్యార్థులకు చదువు పూర్తియగువరకును సహాయ మివ్వబడును. ఈవేతనములు దాపాలు, హైస్కూలు విద్యార్థులకు 4, కాలేజి (సంస్కృతము కలిగిన ఆర్ట్సు కోర్సు) విద్యార్థులకు 12, వైద్యము, ఇంజనీరింగు, వ్యవసాయము మొదలగు టెక్నికల్ కోర్సు విద్యార్థులకు 6, అవకాశముండిన ఉన్నతశాస్త్రనిర్వహణ గాని టెక్నికల్ విద్యలనుగాని అభ్యసించు విద్యార్థికి 1, యివ్వబడును. స్త్రీలుకూడ (అవివాహితులు) ఈవేతనములు పొందవచ్చును. ఇందుకు దరఖాస్తులు ఈమాసాంతములోగా శ్రీ దామెర్ల రామారావుగారికి (మా సీ॥ యం ట్రస్టీ) దామెర్లవారి యిల్లు, రాజమండ్రి) పంపవలెను. ధర్మకర్తలు వచ్చేనెల మొదట సమావేశమై ఉచితవేతనములు పొందదగిన విద్యార్థులను నిర్ణయించెదరు

ఆంధ్రదేశ వార్తలు

ఏలూరు

జూన్ 3: ఈపురమందు గత నెల 14వ తేదీన స్థాపింపబడిన సంస్కృత పాఠశాల ప్రారంభోత్సవము 31-5-43 తేదీన శ్రీ వారణాశి సుబ్రహ్మణ్య శాస్త్రిగారి అధ్యక్షతను జరుపబడెను. పభితులు శ్రీ పోలుంబి లింగయ్యగారు మొదలైనవారు రుపన్యసించిరి. (స్వ. వి.)

గుడివాడ

జూన్ 1:— కృష్ణాజిల్లా కలెక్టరుగారి ఎతి సూర్యకాంతి మహంతిగారి అధ్యక్షతన క్రింద గుడివాడపట్టణమందు రెడ్‌క్రాస్ సంఘపు శాఖ నొకటిని స్థాపించిరి. గుడివాడ డివిజనులవారుకమిటీ అధ్యక్షులైన టి. ప్రభాకరరావుగారి (గుడివాడ డిప్యూటీ కలెక్టరు) అధ్యక్షతక్రింద జిల్లాకలెక్టరుగారికి వారి పతిగారికి అల్పాహారమిం దొసంగబడెను. (ప్ర. వి.)

కార్పొరేషనగరము

జూన్ 2:— ఆదివారమురాత్రి యువకులో దుండగీండ్రు ఇచ్చల శ్రీ వేణుగోపాలస్వామివారాలయము గోపురముపై నుండి కిటికీలను క్రిందికి భగములో కొంతభాగము కత్తెరతో కత్తిరించి అపహరింపుకొని పోయిరి. గుడి అధికారులు పోలీసువారికి తెలియజేసిరి. ఇంతవరకు ఆచూకీ తెలియలేదు. (స్వ. వి.)

పొన్నూరు

జూన్ 5:— పొన్నూరు అర్య వైశ్య సంఘమువారు శ్రీ కన్యకాపరమేశ్వరి పత్రము దేవస్థాన నూతన పరిపాలకవర్గమును ఏర్పరచినటకు శ్రీ పొత్తూరి వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతక్రింద సమావేశమై శ్రీ అలపాటి సుబ్బారాయుడు, పొత్తూరి వెంకటేశ్వర్లు, గుడివాడ రామచంద్రరావు, అలపాటి సుబ్రహ్మణ్యంగార్లను నూతన పరిపాలకవర్గముగా ఏర్పరచుకొనిరి. (స్వ. వి.)

గంధంగారు

జూన్ 4: గుంటూరుపురపాలకఉద్యోగికి బ్యాండిచ్చిన సాయంకాలము గుంటూరుపురపాలక సంఘపుభవనములో, మ్యూనిసిపల్ ఉద్యోగస్థులుండి విరమించుచున్న శ్రీయుతులు వి. సాదాయణప్పగారికిళ్ళ నేనిట్టివిందొసంగి, శ్రీ రా. బ. తెల్లాకుల జాలయ్య (పురపాలకసంఘాధ్యక్షులు) రామారావు (ఆఫీసు మ్యూనేజరు) శ్రీయుత సాదాయణప్పగారు కెసిసిపిసుబ్బారాయుడు. శ్రీ సాదాయణప్పగారు చిరకీర్తిని జవాబొసంగిరి. (స్వ. వి.)

రాజమండ్రి

జూన్ 2:—స్థానిక పౌరాణిక నాటక సంఘంవారు నిన్నటిదినం శ్రీ రామాసిగర్ కర్మ్యూనారి మేడమీద శ్రీ చిదళ్ల సుబ్బారావుగారి అధ్యక్షతక్రింద సమావేశమైరి. శ్రీ కాట్న సీతారామయ్యగారు, కాయల సీను తొమ్మిదిమందికి సహాయం చేయవలసినదిగా తెల్పిన శీర్షికం ఏకగ్రీవంగా ఆమోదింపబడినదైనది. (ఇ. వి.)

జూన్ 2: —స్థానిక ఆర్యవర్తక యువజన సంఘం నిన్నటిదినం సాయంకాలం శ్రీ మామిడి అప్పారావుగారి అధ్యక్షతక్రింద జరిగెను. (ఇ. వి.)

తుని

జూన్ 5:— శ్రీ రాజావారి హైస్కూలులో స్కూల్ ఫైనల్ రిజల్టులు 88 విద్యార్థులలో 20 కృతార్థులైరి. వీరిలో ఇద్దరు డిస్టింక్షను కంటంపాటి ప్రోమవాధ. పంతులుగారి కుమార్తె వల్లా పత్యేకతిమంగా, పెదపూడి సత్యద్రయనూ ఇద్దరు బాలికలుకూడ ఉత్తీర్ణులైరి.

ఈతనికేంద్ర డిప్యూటీ ఇన్‌స్పెక్టరుగా నుండిన ఎస్. రాజారాజుగారు పెద్దాపురం సెంటికి బదలాయింపు అయిన సందర్భమున నిన్నటిరోజున వారికి యిచట ఉపాధ్యాయ సంఘమువారు పిక్నిక్కులు, రమణీయ బోర్డు ఆఫీసులో యిచ్చిరి. యిచటి హైస్కూలు హెడ్‌మాస్టరుగానున్న కాశీభట్ల ఉమామహేశ్వరరావుగారి అధ్యక్షతక్రింద సభయున్నూ టీపార్టీయున్నూ జరిగెను. (స్వ. వి.)

తిరుపతి

జూన్ 4:—తిరుపతి పట్టణ పత్రికా విలేఖరులసంఘపు మొదటివార్షికోత్సవము ఈదినము "సంధ్రనివేదనము"లో శ్రీ సి. ఇ. రామస్వామిగారి అధ్యక్షతక్రింద జరిగెను. ఈ సంవత్సరమునకు శ్రీ సి. ఇ. రామస్వామి అధ్యక్షులుగాను, శ్రీ ఎ. రంగస్వామిగారు కార్యదర్శిగాను ఎన్నుకొనబడిరి. ఈ సందర్భమున "రాయలసీమ" సంపాదకులు శ్రీ కె. నరసయ్యగారు విలేఖరులకు అల్పాహారమిందు చేసిరి. (స్వ. వి.)

జూన్ 4:—తిరుపతి పురపాలకసంఘమువారు తిరుపతి దేవస్థానము చేస్కొన్న శ్రీ పెళ్ళిశాని అన్నారావుగారికి అతడు దేవస్థానమున పనిచేయుచు ఇటీవల మృతినొందిన తిరుపతి పురపాలక సంఘమువారు ఒక పిక్నిక్కులమందు చేసిరి.

నిన్నటిదినము దేవస్థాన ఎలక్ట్రికల్ డిపార్టుమెంటువారు కూడ వక అల్పాహారమిందు శ్రీ అన్నారావుగారికి చేసిరి. (స్వ. వి.)

గుంటూరుకు స్త్రీల కళాశాల

మునిసిపలుసంఘం కోరికకు ప్రభుత్వపు ఆమోదం

గుంటూరు, జూన్ 5:—

గుంటూరు పురపాలకసంఘమువారి తీర్మానము ప్రకారం ప్రభుత్వపు విద్యాశాఖకార్యదర్శి గుంటూరులో స్త్రీలకళాశాలపెట్టుటకు ఆమోదించుచు, ప్రతి సంవత్సరము పురపాలకసంఘపు బడ్జెటులో రూ 5000/- కళాశాలనిమిత్త వినియోగింపవలెనని ఉత్తరువు చేసిరి. ఈ ఉత్తరువు ప్రకారము పురపాలకసంఘమువారు తమ ఆదాయవ్యయపట్టికలో ప్రతి సంవత్సరము ఈ కళాశాల నిమిత్త రూ 5000/- ఖర్చుపెట్టెదరని తెలియచున్నది.

కళాశాల కట్టుటకుగాను రహదారి బంగాళదగ్గరనున్న స్థలము కావలెనని ప్రభుత్వమువారిని కోరినారు.

ఈ కళాశాలను ఆంధ్రవిశ్వవిద్యాలయములో చేర్చుకొనుటకు, శ్రీయుత యస్. కృష్ణయ్యశెట్టిగారు ఆంధ్రవిశ్వవిద్యాలయపు రిజిస్ట్రారుగారికి వ్రాసినారు.

ఈ కళాశాల స్థాపనకు ముఖ్యకారకులు శ్రీ॥ బి॥ తెల్లాకుల జాలయ్యగారు, పురపాలకసంఘసభ్యులు కమిషనరు. (స్వ. వి.)

అర్డినెన్సుల కేసులు పునర్ విచారణ

పెనుగొండ, జూన్ 3:—

ఈ యూరి గగనమువాల్ కేసుయున్న. ఈ తాలూకా కొత్తకోట గ్రామం ఫారెస్టు బంగళాయున్న, తరులెట్టబడిన కేసులలో ముద్దాయిలు 14 మంది పైన ఛార్జీపెట్టబడి సుమారు 2½ నెలలు కావచ్చినది. ఇటీవలికొత్తగా వచ్చిన సబ్ కలెక్టరుగారికి ఆర్డినెన్సులక్రింద కేసులను విచారించుటకు అధికారములు శేషంధరులవల పై రెండు కేసులను శ్రీవంతపురం డి॥ కి॥ గారి కోర్టుకు మార్చియుండిరి.

కొని, మరల, పై కేసులు, యీ డివిజన్ సబ్ కలెక్టరుగారేవిచారించవలెనని కలెక్టరుగారు వుత్తర్వు చేసియున్నందున, పై కేసుల కైళ్ళు యిటికి వచ్చినవి. పై ముద్దాయిల సుమారు 7 నెలలు గారిమండులోవున్నారు.

పై కేసులను సబ్ కలెక్టరు మొదట నుంచి విచారణ ప్రారంభించెదరో లేక గతిన మేజస్ట్రేటు వుత్తర్వును అంగీకరించి, డి ఫెన్స్ సాక్ష్యము ప్రారంభించెదరో తెలియకున్నది.

కేసులు యీనెల 9 వ తేదీ నాటికి వాయిదాపేసినారు. విచారణ కదిలిలో జరుగునని తెలియుచున్నది. (స్వ. వి.)

రాజంపేటలో కమ్యూనిస్టుల అరెస్టు

రాజంపేట, జూన్ 5:—

నిన్న తెల్లవారు సాయంత్రం రాజంపేట కమ్యూనిస్టు కార్యదర్శి పార్టీ ఆఫీసులో జరుగుచుండగా, రాజంపేటపోలీసుసర్కిల్ ఇన్‌స్పెక్టరు సబ్ మేజిస్ట్రేటు సమక్షంలో ఆఫీసును సోదాచేసి కొన్ని ప్రజాశక్తి ప్రచురణలు, పార్టీ లెటర్లు, పార్టీ ఆఫీసు బోర్డు, పార్టీ జండాలు, పైలను తీసికొని, కడపజిల్లా కమ్యూనిస్టుపార్టీ అర్గనైజరు పంజం నరసింహారెడ్డి, రాజంపేటతాలూకా నాయకుడు యం. రామకృష్ణారెడ్డి, కరువు నివారణపని చేయుచుండ కృష్ణాజిల్లానుండి వచ్చిన రామమోహనరావు అనువారలను అరెస్టుచేసి, రాజంపేట సబ్ జైలులో వుంచిరి. వీరిని ఇండియా శిక్షాస్మృతి 39-వ సెక్షనుక్రింద డిటైన్ చేసిరి. (స్వ. వి.)

పత్తికొండ

జూన్ 2:— పత్తికొండలో తాలూకా ప్రాథమికోపాధ్యాయపుస్తక భాండాగార శ్రీకళామందిరసహాయార్థము శ్రీయుత యమ్మిగనూరు, మానాని సోమప్పగారు 116-0-0 ఇ విరాళ మొసంగిరి. (స్వ. వి.)

చీమకుర్తి

జూన్ 3:— ఆర్యవైశ్య యువజన సంఘ సాధారణ సభ్యుల సమావేశము నిన్నటి రోజు సాయంకాలము జరుపబడి నూతన సంవత్సరమునకు యీ క్రింది వారిని పరిపాలకవర్గముగా ఎన్నుకొనుట యైనది. అధ్యక్షులు శ్రీ చలవాది సుబ్బరాయుడుశ్రేష్ఠి, ఉపాధ్యక్షులు శ్రీ చలవాది సత్యనారాయణశ్రేష్ఠి, కార్యదర్శి దుద్దు నానమంతరావుగుప్త, సహాయకార్యదర్శి శ్రీ తాళ్లూరి రామస్వామిశ్రేష్ఠి, కోశాధిపతి శ్రీ కూరపాటి వెంకటేశ్వర్లుశ్రేష్ఠిగారు, శ్రీ చేబ్రోలు వెంకటసుబ్బారావు, కొలా వెంకటేశ్వర్లు, నూనె గురవయ్య, చలవాది వెంకటసుబ్బయ్య, దేసు బాలాజీయ్యగార్లు కార్యనిర్వాహకసభ్యులు.

యీ నెల 1, 2 తేదీలలో సీమకుర్తి ఆర్యవైశ్య యువజనసంఘ వార్షికోత్సవము శ్రీయుత కొల్లా కాశి విశ్వనాథంగుప్తగారి అధ్యక్షతను జరుపబడెను. (స్వ. వి.)

శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రిగారు

వెడనలో సన్మానం

బందరు, జూన్ 2:—

పెడనగ్రామములో నిన్న సాయంకాలము శ్రీ భట్ట వసుంధరాదేవి తృతీయవర్ధంతి, శ్రీ భట్ట వసుంధరాదేవి వసోజన రాత్రి పాఠశాల తృతీయవార్షికోత్సవము, శ్రీమహాసుహోశ్వర గ్రంథాలయ వజ్రజయంతి కార్యక్రమములకు అధ్యక్షులవహించుటకు నేలెంచిన బి. సార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారికి అఖండసన్మానమును వర్ధంత్యుత్సవములు జరుప శ్రీ భట్ట జ్ఞానశోటయ్యగారు, వారికు మారులు శ్రీ కుమారస్వామిగారలు చేసిరి. సభల ప్రారంభోత్సవము జరుపుట కేలెంచినట్టియూ, బందరు రెవిన్యూడివిజన్ ఆఫీసరుగారైన శ్రీ టి. మణ్యంగం మొదలియారుగారిని, ఆహారు అన్నపానీయాలు అందిన 11 వ కృష్ణాజిల్లా గ్రంథాలయ మహాసభ ప్రారంభకులు శ్రీ మాచేమల్లి రామచంద్రకవిగారిని, శ్రీ తేకుమల్ల రామచంద్రరావుగారిని 14 జతల ఎడ్లచే లాగబడి అలంకరించబడిన ద్విచక్ర శకటములో గొప్పఊరేగింపు చేసిరి. శ్రీ భట్ట కుమారస్వామిగారు, పైవారందరను, అతిథులను హృదయపూర్వకముగ ఆహ్వానించిరి.

తరువాత శ్రీ మణ్యంగం మొదలియారుగారు సభిలప్రారంభించిరి.

శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారికి సన్మానపత్రము సమర్పించబడెను. బాలకవి శ్రీ దాలిపర్తి కీతారామారావుగారు శ్రీ శాస్త్రిగారిని గురించి పద్యములు చదివిరి.

శ్రీ శాస్త్రిగారు సన్మానములకు కృతజ్ఞతి దెల్పుచూ, వసోజన పాఠశాల ప్రయోజనము గురించి మాట్లాడి పెడనలో నిలపబడుచున్న శ్రీ వసుంధరాదేవి వసోజన రాత్రి పాఠశాల పౌరులచే సద్వినియోగ పరుపబడునని ఆశించిరి. (స్వ. వి.)

రేపల్లె తాలూకా మహాజనసభ

రేపల్లెలో సమావేశం

రేపల్లె, జూన్ 2:—

పైసభ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతక్రింద జరుపబడినది. శ్రీ గుంటూరు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారు రావండున శ్రీయుత బుట్టా వెంకటనాంచారయ్యగారిచేత ప్రారంభింపబడినది.

అధ్యక్షులు వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రస్తుత ఆహారపదార్థముల గురించి జరుగుచున్న ఆందోళన గురించియూ, కిరసనాయిలు, అగ్గిపెట్టెలు, పంచదార మొదలగు వస్తువులు కరువు గురించియూ, ఎలిమెంటరీ పాఠశాలలను విరివిగా స్థాపించవలెననియు, వైద్యాలయములకు మందులు వెంటవెంటనే పంపవలెననియు, రోడ్లు మరమ్మతులు చేయించవలెననియు మాట్లాడినారు.

తరువాత చావలి శ్రీ కృష్ణయ్యపంతులుగారు, చావలి బాలసుందరంగారు, రావు వెంకట్రాయుడుగారు, బొన్నేపల్లి లక్ష్మీనారాయణగారు మాట్లాడినారు.

ఈ సభవారు చిరకాలమునుండి యీ తాలూకా సభలకు సేవచేయుచున్న సిద్ధాబత్తుల చిదంబరరాఘవులుగారికి అభినందనములు యిచ్చినారు.

ఈ తాలూకాలో అన్నిప్రాంతములవారి ముబ్బందులనుగురించి శ్రీ జిల్లాబోర్డు ఆఫీసరుగారివద్దకు డిప్యూటేషన్ పంపుటకు యీ సభవారికి అధికారము యిచ్చెడెను.

నూతనకార్యవర్గం

యీ దినమువారు నూతన కార్యవర్గ సభ్యులుగ ఎన్నుకొనబడినారు. మల్లెపల్లి శ్రీ కృష్ణం కొదవిగారు, అధ్యక్షులు. చావలి శ్రీ కృష్ణయ్య పంతులుగారు, ఉపాధ్యక్షులు. కుడితిపూడి సత్యనారాయణగారు, కార్యదర్శి సి. చిన వీరరాఘవులుగారు, వి. వి. సుబ్బరావుగారు, సహకార్యదర్శులు, మహమ్మద్ మస్తాన్, బడుగు వేణుడు, చావలి బాలసుందరం, మద్దుల గిరిరావు, మోటూరి సత్యనారాయణ, బడుగు మంత్రయ్యగార్లు సభ్యులు.

బుట్టా వెంకటనాంచారయ్యగారి అభినందనములతో సభముగింపబడినది. (స్వ.వి.)

కృష్ణాజిల్లా వేరుశనగల మిల్లుల యజమానుల సభ

బెజవాడ, జూన్ 7:—

నూనెగింజల విషయం వాయిదాపేరాల కంట్రాక్టులను చెయ్యకూడదని దొరతనం వారు వుత్తరవుచేశారని, దీనినిగురించి ఆలోచించడానికి కృష్ణాజిల్లా వేరుశనగల మిల్లుల యజమానులసభ యీనెల 5-వ తేదీ జరుగుతుందని యిదివరకు తెలుపబడెను గాని ఆ నాడు సభకు వత్తకు లెవరున్నా రాలేదు. అందువల్ల మెన్న సభ జరుగలేదు. ఈనెల 7-వ తేదీ బుధవారంనాడు సాయంకాలం యీసభ బెజవాడలో శ్రీమతి రాంబా మల్లీశ్వర ఆంధ్రగ్రంథాలయాధికరణంలో జరుగుతుంది. ఈసభకు వత్తకులందరున్ను ముఖ్యంగా రావలెను అని యీసంఘం అధ్యక్షులు ఆలపాటి కుటుంబరావుగారు యీవారాళ ప్రకటించారు. (స్వ. వి.)

అధికపన్నులు, పొగాకు చట్టం రద్దుపరచాలి

తెనాలి డిప్యూటీకలెక్టరువద్దకు రాయబారం

తెనాలి, జూన్ 8:—

తెనాలితాలూకా రైతుసంఘం వారి యాజమాన్యమున రావి చినమ్మయ్యగారి అధ్యక్షతన తాలూకాలోని వివిధగ్రామములనుండి వచ్చిన వెయ్యిమంది రైతులు పూర్వోక్తంపుతో తెనాలి డిప్యూటీకలెక్టరుగారివద్దకు వచ్చిరి. కౌన్సిల్ మెంటు, పొగాకు చట్టం రద్దు చేయవలెననియు, మరికొన్ని జిల్లా రైతులకు కూలీలకు సంబంధించిన కోర్కెలతో గూడిన మెమోరాండమును తీసుకొనివెళ్లి, కలెక్టరుగారు యాత్రాదర్శంలోని క్రమశిక్షణతో మాత్రమే మాట్లాడెదనని యు, మిగతా జనబాహుళ్యముతో పని లేదని పలిపిచ్చిరి. తాయంకాలం శ్రీ కలెక్టరుగారు కారణాంతరమున బెజవాడకు వెళ్లిరి. తహసీల్దారుగారి సంధ్యానగా వారు గూడా పైవిధముగనే పలిపిచ్చిరి. సాయంకాలం మునిసిపలు లైబ్రరి వద్ద గుంటూరుజిల్లా రైతుసంఘాధ్యక్షులు శ్రీ కొల్లా వెంకయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ గావించిరి. వాసిరెడ్డి శివలింగప్రసాద్ అన్నె సీతారామయ్య రావి చినమ్మయ్య మాకినేని బసవ పున్నయ్యగార్లు అధికపన్నులు పొగాకుచట్టం రైతుసంఘాల ఆశోరసమస్యలమీద మాట్లాడిరి. రాయలసీమ కరువునివారణకై నిధి వసూలు చేయబడెను. (స్వ. వి.)

కృష్ణాజిల్లా గ్రంథాలయ మహాసభ

బందరు, జూన్ 2:—

పైసభ నిన్న సాయంకాలము శ్రీ తెల్లాకుల శివశంకరశాస్త్రిగారి అధ్యక్షతన పెడనలో జరిగెను. ఈ సభను శ్రీ మారేపల్లి రామచంద్రకవిగారు ప్రారంభించిరి.

ఈ క్రింది తీర్మానములు గావింపబడెను.

(1) గ్రంథాలయోద్యమవ్యాప్తికి పాటుపడి యిరవల మరణించిన శ్రీ జల్లు వెంకటసుబ్బారావు, రావు సాహెబు వేమూరి శివసుబ్బారావుగార్ల కుటుంబీకులకు సానుభూతి తెలిపిరి. (2) ప్రభుత్వమును, జిల్లాబోర్డులను, పంచాయితీ బోర్డులను, పరతి పంథములను గ్రంథాలయోద్యమమునకు సాయము మొదలగవలెనని కోరుచూ, ప్రభుత్వమువారు ప్రతి పంచాయితీబోర్డును ఒక గ్రంథాలయమును నెల్పకొల్పవలెనని ఉత్తరువు నివ్వవలెననియు సభవారు కోరిరి. (3) ప్రతి జిల్లాబోర్డు కేంద్రగ్రంథాలయ మొకదానిని నెలకొల్పి, దేశీయోద్యమములకు ద్వారా ప్రచారము చేయించవలెనని సభవారు బోర్డులవారిని కోరుచూ, ప్రభుత్వమువారు తాము కార్మిక, కర్షక పక్షపాతులని ప్రచురించు గ్రంథము లన్నింటిని ఉచితముగా గ్రంథాలయములకు పంపుచేయాలని ప్రభుత్వమును కోరుచూ, రచయితలు, పబ్లిషర్సు ప్రతిపుస్తకమునకు నిమయమూ రెండు తీసుకూరు చేయాలనియు, కోరిరి.

అఖిలభారత గ్రంథాలయమహాసభవారు వచ్చే మూసనందు గ్రంథాలయ రజతోత్సవమును జరుపవలెనని సభవారు కోరిరి.

సభలకు విచ్చేసిన అతిథులందరికి ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ కుమారస్వామిగారు వందనాలర్పించిరి. తదనంతరము కూచిపూడివారి భరతనాట్యప్రదర్శనము జరుపబడెను. (స్వ. వి.)

శ్రీ శారదానికేతనము

గుంటూరు, జూన్ 3:—

శ్రీ శారదా నికేతనముయొక్క ఆంధ్ర గీర్వాణ సంగీత పాఠశాలకళాశాలలు, ఎలిమెంటరీ తరగతులు, వేసవి సెలవుల అనంతరము జూన్ 15 వ తేదీన తెరవబడును. కార్యదర్శిగారికి దరఖాస్తులు 15 వ తేదీలోపల చేరవలయును అని శ్రీమతి పున్నం లక్ష్మీబాయమ్మగారు వ్రాయుచున్నారు.

ఒక సెక్యూరిటీఖైదీ విడుదల

పూనా, జూన్ 6:—

విభూతిదినంగారిని 1932 డిశంబరులో అరెస్టు చేశారు. వీరిని పూనా నెరసాలలో సెక్యూరిటీఖైదీగా వుంచారు. వారిని యీవారాళ సాయంకాలం వదిలేశారు.

కీ॥ శే॥ శ్రీ గ్రంథి హనుమంతరావు క్షేమగారు

అనకాపల్లి, జూన్ 3:—

వర్తకశిఖామణులు, శ్రీ గ్రంథి హనుమంతరావుశ్రేష్ఠిగారు కొలది మాసములనుండి అనారోగ్యముగా నుండూ చికిత్స పొందుచు విశాఖపట్నము కేగి, అచ్చటనిక్షేమంగా యున్న నిన్నటిసాయంకాలము స్వర్గస్థులైరి. గోవాడ అన్నపత్రిక, అనకాపల్లిలో శ్రీ అనుజనేయస్వామివారి దేవస్థానమునకు ధర్మకర్తలుగానుండి అనకాపల్లి పురపాలక సంఘమునకు చాలకాలము సభ్యులుగ విశాఖపట్నము తాలూకా బోర్డుకు కొంతకాలము అధ్యక్షులుగ నుండిరి (స్వ. వి.)

శ్రీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారు

జీవిత చరిత్రమ విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన

శ్రీమద్భగవద్గీత

(తృతీయ ముద్రణము)

కద్దరుబైండు వెల రూ. 2-0-0. పోస్టేజితోసహా రు 2-8-0 పంపిన కాపీని అదే రిజిస్టర్డు ద్వారా పంపబడును. వి. పి. ద్వారా పంపబడవు.

వలయువారు:

ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

ఈ స్పెషల్ సబ్బు

మా వద్దనున్న 501 సబ్బు తువకలను పొంగునీళ్లలో కరిగించి ద్రవస్వరూపమైన సబ్బుగా ఉపయోగింపవచ్చును.

చాలకాలం ఉపయోగపడును

దెమ్ముతగలకుండా 501 స్పెషల్ సబ్బును రబ్బరు మేట్ మీద గాని, తీగల పెట్టెలో గాని యుంచుడు.

501 స్పెషల్ పట్టించుటకు రు వస్త్రములు నీళ్లలో బాగా నానవేయుడు.

501 స్పెషల్ సబ్బును బట్టలకు ఎక్కువ పట్టించకూడదు

టాంకో సేల్స్ డిపార్టుమెంటు, మద్రాసు - సికింద్రాబాదు.

తాతా ఆయిల్ మిల్స్ కం॥ లి॥ తాతాపురం & బొంబాయి.

501

పాఠశాలలోని బాలబాలికలు గూడ

సహాయ పడవచ్చును

యుద్ధములో నిమగ్నమైయున్న అన్ని దేశములకు,— అన్ని దేశములందు,—ఏవో కొన్ని సరకులు కొఱవడియుండుట సహజము. జర్మనీ వంటి దేశములకు అన్ని వస్తువులును కొఱవయే. ఇండియాకు విల్లర నాణెములు, రైలుపెట్టెలు,—కొన్ని ప్రదేశములలో ఆహారము, తక్కువపడియున్న సంగతినిగురించి మీరు చదివియేయున్నారు. కాని వీటినన్నింటిని మించి మనదేశమునకు కాగితము ఎక్కువ కొరవడియున్నది.

ఇంకముండీ పాఠ్యగ్రంథములు నోటు పుస్తకములకు కూడా కాగితము లేకపోవచ్చును. అందువలన నోటుబుక్కులు వ్రాయకుండ చూడవలెను. ప్రతి అంగుళము నోటును విడువకుండ ఉపయోగింపుడు. ఒకసారు వాడిన దానినే రబ్బరుతో చెరిపి తిరుగ ఉపయోగింపుడు అనువైన యుండునటుల కలముతోగాక, పెన్సిలుతోనే వ్రాయుడు. కాగితము యుద్ధ సాధనగ వాడింపుడు. కాగితమును పొదుపుచేయుటతో మీరు ఎక్కువ పుస్తకములు సంపాదింప గలిగినచో, మన సేనానులు యుద్ధభూమిలో గెలిచి నిండు పుస్తకములు సంపాదించుటకు అవకాశము కలుగజేయును.

ఇంతవఱకు ప్రభుత్వమువారు నిర్వర్తించినది ఏమనగా

1. గడచిన ఆరుమాసములలోను ప్రదర్శనములలో సినిమా థియేటరులకు అదనముగా 5,000 అన్నులు ఖర్చులు తగ్గించినది.
2. అంచే కాకుండా ప్రత్యేకగీతములు గలవాటి 100కి 50 వంతునను, అట్టి కాగితములు గలవాటి 100కి 33 వంతునను తగ్గించినది.
3. ఎక్కువ కాగితమును ఉపయోగించుచున్న అమ్మకములు కల్పించుచున్నను, మిగిలిన కాలంలో కాగితములలోని వినియోగమును పాలవరకు తగ్గించినది.

మనము విడిగా చేయవలసినది ఏమనగా...

1. పిత్తిన సందర్భములన్నింటిలను పంపకమునుపయోగింపుడు.
2. కలములకు మాత్రమే పెన్సిళ్లనుపయోగింపుడు.
3. గ్రాతిని వదిగ వాడవలసిన అవసరములేకుండ పాఠ్యగ్రంథములను భద్రపరుచుడు.
4. పాత పుస్తకము మరల మరియొక రూపమునను వ్రాత అవకాశమును కలిగించి ఎక్కువసేపుడు.

C. P. U. 198 TG.

సంతానము తప్పక కలుగును

మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో దేశుమోతాదు లుండును.

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

ఆర్డర్లన్నీ యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,

C. D. T. Post Box 34, DELHI.

తెనాలిలో రజకుల సభ

తెనాలి, జూలై 5:—

తెనాలి తాలూకా ఆంధ్ర రజక మహాసభ ఈ నెల 2 వ తేదీన శ్రీ కొప్పుపల్లి వంకటప్పయ్యగారి అధ్యక్షతన జరిగెను.

ఆంధ్రరాష్ట్ర రజక జనసేవ సంఘ జనరల్ కార్యదర్శిగారైన శ్రీ లంకా వేంకయ్యగారు ప్రారంభోపన్యాసము గావించి శ్రీ కాపుల వీరభద్రరావుగారు, శ్రీ మాగిరిపూటి వెంకయ్యగారు సంభాషించిరి. సుమారు ఉపన్యసించిరి. (పి. వి.)

రాయలసీమ కరువునిధి

కొడవగంటి, జూలై 4:

ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వమువారు స్థాపించిన రాయలసీమ కరువునిధి జూలై 3 వ తేదీవరకు మొత్తం 3601 రూపాయల విరాళములు వసూలైనట్లు తెలియవచ్చినది. నిలవ రూ 775 యున్నదనియు కోర్చి పత్రికా ప్రకటించుచున్నారు.

ఔషధము

నెలకు రూ. 775/-లు గడించుకోండి

నెలకు రూ. 775/-లు గడించుకోవాలనుకుంటూంటారా? ఫ్రెంచి గోల్డ్ ఎసెన్స్ ఇంజక్షన్ ఇవ్వబడినది. పురుషులు 1 కి 1 కి 1-10 రూ॥ 4 డజన్లు పెట్టుటకును, మనిషి 1 కి 1 కి 1 బియ్యం పెట్టుటకు నిశ్చయించబడినది. కొట్టు 1 కి 1 రూపాయి పిస్తాలు అమ్ముటకు ఉత్తరువు చేయబడినది.

కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ అంబర్ల సూర్యారావుగారు పై నిర్ణయముపై మరిన్ని వివరములు నుంచింపగా, ఈవిధముగ రూపుదిద్దుకుల మూచితరువాత, ప్రజా బాహుళ్యమునకు అందుబాటు లేనియెడల కేవలం సంకోర్డులు ఇచ్చి వీధివీధికి డిపోలు పెట్టగలమని శ్రీ కలక్టరుగారు చెప్పిరి.

విశాఖపట్నం కమ్యూనిస్టుపార్టి కార్యదర్శి శ్రీ అంబర్ల సూర్యారావుగారు కూడ ఆహార సమితిలో సభ్యులుగా నుండుట అవసరమని అని, శ్రీ కలక్టరుగారు వారిని సభ్యునిగా చేర్చుకొనిరి.

విశాఖపట్నంలో బియ్యంకరవు

విశాఖపట్నం, జూలై 4:—

సుమారు 15 రోజులకంటె యీ పట్నంలో బియ్యం దొరకుట ఒకరోజుకంటె ఒకరోజు బహు కష్టముగా నున్నది. ప్రత్యేకము కో-ఆపరేటివు స్టోర్సు శాఖలూను డిపోలూను, మునిసిపల్ చైర్మన్ గారు పెట్టిన డిపోలలోను, మరికొందు యితరస్థలములలోను మొత్తం యేడు డిపోలలో మాత్రము బియ్యం అమ్మబడుచున్నవి. ఈ డిపోలవద్ద యీ పట్నములోని జనసామాన్యమున కంతకును ఒక్కరోజునకు సరిపోవు బియ్యమైనను లభించుటకు సరకు చాలకున్నది. రోజు 1 కి అయిదంతల బస్తాల బియ్యం అమ్మకమవ్వు యీ పట్నంలో యిపుడు రోజుకు రెండువందల బస్తాలు మాత్రమే అమ్మబడుచున్నందున చాలమంది ఉదయమునుంచి రాత్రివరకు డిపోలవద్ద కూలి పనులకు కూడ వెళ్ళకుండా పడిగాపులు పడి చిట్టి బిరకు నట్టిచేతులతో వెనుకకు మరలుచున్నారు. ఏడిపోవద్ద చూచినను ప్రజలు క్రిక్కిరిసి ఉంటున్నారు. జనర్దస్తీగా జనసమూహంలోనుంచి త్రోసుకొని వెళ్లిన వారికి ఒక రూపాయి చేబియ్యంమాత్రం కొనుకుచున్నవి. ఒక్కొక్కరోజున పోలీసువారు కూడ జనసమూహమును అదుపుచేయలేకపోవుచున్నారు.

సంద్యాలలో ఆహారసరకులకు ఇబ్బంది

సంద్యాల, జూలై 4:—

ఈ పురమున ఆహారధాన్యము దొరకక ప్రజలు మిక్కిలి యిబ్బంది పడుచున్నారు. కొన్నలడిపో దగ్గర మాత్రము జొన్నలు, గో ఆపరేటివు బ్రాంచిషాప్ స్టోర్సులో బియ్యము విక్రయింపబడుచున్నవి. ప్రతిరుదయమును ప్రజలు వాటికొరకు ఎక్కువగా గుమిగూడుదురు. పలువురికడకు ధాన్యము దొరకక వీధిని యింట్లకు తిరిగి వెళ్లవలసివచ్చుచున్నది.

రేషను కార్డులు

రివిన్యూ అధికారులు బియ్యమునకు రేషను కార్డులు తయారుచేసి వాటిని తమవుండి పేరుగల వెళ్లవలసినదిగా పురమున దండోరా వేయించియున్నారనియు, యీ పురమందలి 26 వేలమందిజనసంఖ్యలో రెండు, మూడు వందల ప్రజలకు దప్ప అని యితరులకు అందివచ్చుండలేదనీ తెలియుచున్నది. "తహసీల్దారు గారినుండి నోటీసువచ్చినదే కప్ప బియ్యము విక్రయింపబడవు" అని బియ్యము విక్రయింపలైసెన్సుల బొందియుండు వర్తకులు తమ అంగళ్ల ఎదుట బోర్డులను నంటించియున్నారు. అయితే నెత్తుబొందిన రేషను వర్తకులదగ్గర తప్ప యితరవర్తకులు ఎవరును బియ్యమును విక్రయించుచుండుట లేదు. అందువలన ప్రజలు మిక్కిలి యిబ్బంది పడుచున్నారు.

జొన్నలకు ఇబ్బంది

జొన్నలకుగాను జాదాపు 4000 రేషను కార్డులు తయారుచేయబడెననియు, అందు దాదాపు 1200 మాత్రము ప్రజలకు పంచబడెననియు, ఆ కార్డులకంటె మించి అమ్మజాలమని జొన్నలడిపోవారు చెప్పుచుండుటచే, మిగతా కార్డులు ప్రజలకు ఇవ్వలేదనియు తెలియవచున్నది.

బీదసాదల ఇబ్బందులు

సంద్యాలలో ఆహారపదార్థాల కొరత

విజయనగరంలో బియ్యంస్టాల్ ఏర్పాటులు

(మా విలేఖరుల వద్దనుండి)

విజయనగరం, జూలై 4:—

ఈ మధ్యనే పట్టణమునకు ఒక బియ్యపు కొటాయిస్టాకు లైసెన్సు జారీచేయబడుట కేవలం పురవాసులు మట్టుప్రక్కల ప్రజలు బియ్యమునకు బాగా ఇబ్బంది పడిపోవుచున్నారు. విశాఖపట్నంజిల్లా కమ్యూనిస్టు పార్టీవారి ఆధిపత్యమున నున్నటువంటి సుమారు 4 వేలమంది కార్డుదారులు పెట్టబడినదిగా కోటులకు సబుకలక్టరుగారి వద్దకు జరిగి.

అందుకు సబుకలెక్టరు శ్రీ సి. యస్. రామకృష్ణన్ ఐ. సి. యస్. గారు ఇట్లు చెప్పిరి:—

ఇప్పటివరకు 54 దుకాణములకు అదనముగా 8 సహకారసంఘములకు, 6 వీధులలో తమ్ముళ్లకును చిల్లరదుకాణదారులకు, 40 మార్కెట్టులో దుకాణదారులకు బియ్యం అమ్ముటకు లైసెన్సు ఇవ్వబడినది. కుటుంబము 1 కి 1 కి 1-10 రూ॥ 4 శేర్లు బియ్యమును, మనిషి 1 కి 1 కి బియ్యం పెట్టుటకును నిశ్చయించబడినది. కొట్టు 1 కి 1 రూపాయి పిస్తాలు అమ్ముటకు ఉత్తరువు చేయబడినది.

కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ అంబర్ల సూర్యారావుగారు పై నిర్ణయముపై మరిన్ని వివరములు నుంచింపగా, ఈవిధముగ రూపుదిద్దుకుల మూచితరువాత, ప్రజా బాహుళ్యమునకు అందుబాటు లేనియెడల కేవలం సంకోర్డులు ఇచ్చి వీధివీధికి డిపోలు పెట్టగలమని శ్రీ కలక్టరుగారు చెప్పిరి.

విశాఖపట్నం కమ్యూనిస్టుపార్టి కార్యదర్శి శ్రీ అంబర్ల సూర్యారావుగారు కూడ ఆహార సమితిలో సభ్యులుగా నుండుట అవసరమని అని, శ్రీ కలక్టరుగారు వారిని సభ్యునిగా చేర్చుకొనిరి.

విశాఖపట్నంలో బియ్యంకరవు

విశాఖపట్నం, జూలై 4:—

సుమారు 15 రోజులకంటె యీ పట్నంలో బియ్యం దొరకుట ఒకరోజుకంటె ఒకరోజు బహు కష్టముగా నున్నది. ప్రత్యేకము కో-ఆపరేటివు స్టోర్సు శాఖలూను డిపోలూను, మునిసిపల్ చైర్మన్ గారు పెట్టిన డిపోలలోను, మరికొందు యితరస్థలములలోను మొత్తం యేడు డిపోలలో మాత్రము బియ్యం అమ్మబడుచున్నవి. ఈ డిపోలవద్ద యీ పట్నములోని జనసామాన్యమున కంతకును ఒక్కరోజునకు సరిపోవు బియ్యమైనను లభించుటకు సరకు చాలకున్నది. రోజు 1 కి అయిదంతల బస్తాల బియ్యం అమ్మకమవ్వు యీ పట్నంలో యిపుడు రోజుకు రెండువందల బస్తాలు మాత్రమే అమ్మబడుచున్నందున చాలమంది ఉదయమునుంచి రాత్రివరకు డిపోలవద్ద కూలి పనులకు కూడ వెళ్ళకుండా పడిగాపులు పడి చిట్టి బిరకు నట్టిచేతులతో వెనుకకు మరలుచున్నారు. ఏడిపోవద్ద చూచినను ప్రజలు క్రిక్కిరిసి ఉంటున్నారు. జనర్దస్తీగా జనసమూహంలోనుంచి త్రోసుకొని వెళ్లిన వారికి ఒక రూపాయి చేబియ్యంమాత్రం కొనుకుచున్నవి. ఒక్కొక్కరోజున పోలీసువారు కూడ జనసమూహమును అదుపుచేయలేకపోవుచున్నారు.

సంద్యాలలో ఆహారసరకులకు ఇబ్బంది

సంద్యాల, జూలై 4:—

ఈ పురమున ఆహారధాన్యము దొరకక ప్రజలు మిక్కిలి యిబ్బంది పడుచున్నారు. కొన్నలడిపో దగ్గర మాత్రము జొన్నలు, గో ఆపరేటివు బ్రాంచిషాప్ స్టోర్సులో బియ్యము విక్రయింపబడుచున్నవి. ప్రతిరుదయమును ప్రజలు వాటికొరకు ఎక్కువగా గుమిగూడుదురు. పలువురికడకు ధాన్యము దొరకక వీధిని యింట్లకు తిరిగి వెళ్లవలసివచ్చుచున్నది.

రేషను కార్డులు

రివిన్యూ అధికారులు బియ్యమునకు రేషను కార్డులు తయారుచేసి వాటిని తమవుండి పేరుగల వెళ్లవలసినదిగా పురమున దండోరా వేయించియున్నారనియు, యీ పురమందలి 26 వేలమందిజనసంఖ్యలో రెండు, మూడు వందల ప్రజలకు దప్ప అని యితరులకు అందివచ్చుండలేదనీ తెలియుచున్నది. "తహసీల్దారు గారినుండి నోటీసువచ్చినదే కప్ప బియ్యము విక్రయింపబడవు" అని బియ్యము విక్రయింపలైసెన్సుల బొందియుండు వర్తకులు తమ అంగళ్ల ఎదుట బోర్డులను నంటించియున్నారు. అయితే నెత్తుబొందిన రేషను వర్తకులదగ్గర తప్ప యితరవర్తకులు ఎవరును బియ్యమును విక్రయించుచుండుట లేదు. అందువలన ప్రజలు మిక్కిలి యిబ్బంది పడుచున్నారు.

జొన్నలకు ఇబ్బంది

జొన్నలకుగాను జాదాపు 4000 రేషను కార్డులు తయారుచేయబడెననియు, అందు దాదాపు 1200 మాత్రము ప్రజలకు పంచబడెననియు, ఆ కార్డులకంటె మించి అమ్మజాలమని జొన్నలడిపోవారు చెప్పుచుండుటచే, మిగతా కార్డులు ప్రజలకు ఇవ్వలేదనియు తెలియవచున్నది.

చిత్తూరులో బియ్యముపంపకం ఏర్పాటు

చిత్తూరు, జూలై 5:—

31-5-48 తేదిన జిల్లా కలెక్టరు వారు ఐ. సి. ఎస్. గారి యాజమాన్యమున క్రింద కలెక్టరు ఆఫీసులో చిత్తూరులో బియ్యపు పంపకవిషయమై సభ జరిగినది. అస్పష్టము, రివిన్యూ అధికారులు, సహకార శాఖాధికారులు, అనధికారులైన పురప్రముఖులున్నూ హాజరైయుండిరి.

ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ డి. వి. సుబ్బారావుగారు బియ్యపు పంపకపువిషయమై మాట్లాడుచు చిత్తూరులోని సహకారసంఘములద్వారా బియ్యమును సరఫరా చేయుటయే మంచిదనియు, చిల్లరవర్తకులద్వారా పంపకముచేయుట బాధకరముగా నుండవనిన్ని అభిప్రాయమిచ్చిరి. దీనినిగూర్చి కొందరు శేషాభిప్రాయముతో మాటాడిరి. కడపట శ్రీ డి. వి. సుబ్బారావుగారి సూచన ప్రకారము తీర్మానము యివ్వబడెను.

చిత్తూరులో చేనేత పారిశ్రామిక సంఘము

చిత్తూరు, జూలై 5:—

నిన్నటి సాయంకాలము చిత్తూరు బజారు వీధిలో జిల్లా సూపరింటెండెంటు గారి సతీమణి యాజమాన్యమున మదరాసు సహకార చేనేత పారిశ్రామికసంఘపు బ్రాంచి స్థాపించబడినది. ఆసమయమున డిప్యూటీ రిజిస్ట్రారు గారు, శ్రీ గాధిరాజు రామమూర్తిగారు, శ్రీమతి కాంతమ్మ, బిఏ ఎల్‌టి. గారున్నూ చేనేతపరిశ్రమాభివృద్ధిని గూర్చి వివరించి మాట్లాడిరి. సభలో చాలమంది పురప్రముఖులు హాజరై యుండిరి.

గుంటూరుకు దాళబియ్యండిపోలు

గుంటూరు, జూలై 4:—

గుంటూరు కొమరివారణ సంఘము నిన్న సాయంకాలము గుంటూరు పురపాలక సంఘపు భవనములో శ్రీ రా. బ. తెల్లాకుల బాలయ్యగారి అధ్యక్షత క్రింద సమావేశమై ఈనెల 7 వ తేదీ నుండి గుంటూరు పట్టణములో నాలుగు "దళిత బియ్యపు డిపోలు" ఉత్పత్తిదారులలో పాంచింపుటకు తీర్మానించిరి. ఈ డిపోలలో బియ్యము రూపాయికి 4 శేర్లు ప్రకారము యివ్వబడును.

ప్రస్తుతము గుంటూరులో బియ్యము రూపాయికి 3 శేర్లు అమ్మబడుచున్నది.

కాకినాడ పురపాలక సంఘాధ్యక్షునకు ఏలూరులో సన్మానం

ఏలూరు, జూలై 8:—

కాకినాడ పురపాలకసంఘాధ్యక్షులైన శ్రీ పైడా వెంకటనారాయణ జమీందారుగారి పురస్కారము విచ్చేసినసందర్భమున వారికి ఏలూరు వైశ్యబృందమువారు ఘనమైన సన్మానం చేసినారు. ఉదయము ఏలూరు వైశ్యజ్ఞానసమాజమువారు తమ భవనమందు అల్పాహార విందొసంగిరి. మధ్యాహ్నము పురోగేంపు జరిగెను. శ్రీ కళ్యాణపురపేష్టి ధర్మశాలయందు శ్రీ వారి గౌరవార్థము గొప్ప అల్పాహారవిందు దొసంగబడెను. శ్రీమతి యంగూరి రత్నమ్మగారి అధ్యక్షతన సన్మానసభ జరిగెను.

రాష్ట్రశ్రీ కూజేటి నారాయణరావుగారు శ్రీ వెంకటనారాయణగారి గౌరవార్థము విందు గావించిరి. (స్వ. వి.)

తూ. గో. ఆదిమాంధ్ర మహాసభ

పైమహాసభ సమావేశం ఈనెల 16 తేదీ కాకినాడలో శ్రీ రావుబహదూరు ఎన్. శివరాజుగారి అధ్యక్షతను జరుగును. ఆ రోజే శ్రీ తలారి గోపాలరావుపాయుడుగారి ప్రథమవార్షిక మహోత్సవంకూడ శ్రీ శివరాజుగారి అధ్యక్షతను జరుగును. ఆ సందర్భమున పరిజన పారిశ్రామిక ప్రదర్శనము, హరిజన శ్రేయోపకర పండిత సన్మానము, శ్రీనామనుడుగారి ఛాయాపట ఆవిష్కరణము జరుగును.

బెంజిమెను కేసు

నెపన్నకు కమిటుచేయబడెను

గూడూరు, జూలై 6:—

ఈ దినము గూడూరు సబ్ మేజిస్ట్రేటు వారు వెంకటనిపోలీసు సబ్‌యిన్ స్పెక్టరు బెంజిమెనుగారిని 341-332 సెక్షనల క్రింద నేరస్థులుగా నిర్ణయించి వారిపై నేరము బడిన హరిజన స్త్రీ మానభంగం కేసును చార్జిచేసి సెషన్సు కమిట్ చేసిరి. సబ్‌యిన్ స్పెక్టరు తేలుగొనవలసియున్నారు. (స్వ. వి.)

సహకార సంఘాలపై నేల్సుటాక్సువిధింపరాదు

మదరాసు సహకార సంస్థల సభా తీర్మానం

మదరాసు, జూలై 7:—

ఈ రాష్ట్రంలోగల ప్రధానసహకారసంస్థల సభ నేడు నిన్న ట్రిప్లికేను అర్బను కో-ఆపరేటివు సొసయిటీల సభాసంకీర్తనమున ఎస్. కె. యజ్ఞనారాయణయ్యగారి అధ్యక్షతను జరిగెను.

కె. సి. రామకృష్ణగారు, ట్రిప్లికేను స్టోరు అధ్యక్షులు స్వాగతోపన్యాసము నొసంగుచు, వస్తువులను వాడుకొనే ప్రజలసొసయిటీల యిబ్బందులన్ని తెల్పుకొనుచు వస్తువులు కోసువ్యాపారాన్ని కొన్న అందరికి పంచియివ్వగల రాష్ట్రీయ సహకారసంస్థ యొకటి స్థాపించుట అవసరమని సూచించిరి. మదరాసులోనున్న ట్రిప్లికేను స్టోరుకి సప్లయిలు యెక్కువచేయనిది సభ్యులు కానివారికి సప్లయిచేయుటకు వీలుండదనియు, బయట వారు తిరిగి విక్రయించుటకు సరకు కొనుచున్నారనియు, నగరంలో యిదివరకువలె ప్రమాదం భయంలేదు. కనుక తమ సంఘాన్ని సభ్యులకు మాత్రమే విక్రయించుకొన విడిచిపెట్టుట మంచిదనియు, లేదా లేమినింపవద్దతి అమలుజరుపడం మంచిదనియు తెలిపిరి.

కో ఆపరేటివు రిజిస్ట్రారుగారి ప్రసంగం

కో-ఆపరేటివు రిజిస్ట్రారు సత్యనారాయణగారు ప్రారంభోపన్యాసము నొసంగుచు, బర్మా పోపులవల్లను యితరకారణాలవల్లను ఆహారపదార్థములు తగ్గిపోవుటే గాక, పండించేవారు అమ్మకపోపులవల్లను, వర్తకులు ధర యెక్కువ కనుక ఆశతో దాచుకొనుటవల్లను, కొనేవారు దొరకదేమోనని ఎక్కువ కొనుచుండుటచేతను చాల చిక్కిర్పడుచున్నదనియు చెప్పిరి. అందుకే ప్రభుత్వవారు రవాణా నిర్బంధనియమాలు చేయవలసివచ్చినదనిరి.

పశ్చిమ దేశాలలో ఇంట్లో కంటగ్యారంటీలు తెలిసిన స్త్రీలు స్టోర్సు నిర్వహణం చేస్తూ వుంటారు. ఇండియాలో గూడ అట్లు చేయడం మంచిదనిరి. వస్తు విక్రయసంఘాలన్ను, వస్తు వుత్పత్తి సంఘాలన్ను అన్యోన్యంగా నుండి కలసి పనిచేయుచు వారం వారం లేక దినదినం సంప్రదించుకొనుచు లోపాలుధరలు నిర్ణయించుకొనుట మంచిదనిరి. వస్తువుల తోబాటు వస్త్రాలుగూడా సహకారసంఘములవారు విక్రయిస్తూ వుండాలనిరి.

అధ్యక్షుని ప్రసంగం

అధ్యక్షులు యజ్ఞనారాయణయ్యగారు తమ ఉపన్యాసమందు, ఉత్పత్తి సంఘాలకు విక్రయసంఘాలకు బద్ధవైరంగా నుండరాదని యును, 'కో ఆపరేటివు' అన్న పదమెక్కడ ఎక్కడ ప్రభుత్వ లెక్కలలో వ్రాయబడుచుండునో అచ్చటనెక్కడ ఎత్తివేయ, యీ రెండు రకాల సొసైటీలకు కలిసివచ్చే జీవయు లేదనియు, అందుచే వాటికి సామరస్యం కుదురుట కష్టమనియు చెప్పిరి.

తీర్మానాలు

కొండోజాడు సభలో యీ దిగువతీర్మానాలు అంగీకరించబడెను.

సహకారసంఘాలకు వస్తువుల సప్లయి కోటాను నిర్ణయించు విషయమున జిల్లా కలెక్టరులకు సలహాచేయుట సంఘాలు ప్రతి జిల్లాలోను వుండవలెను. ప్రైమరీ సంఘాలు సెంట్రలుసహకార స్టోర్సులో తమకు కావలసినసరకు కొనాలిగాని కమిషను ఏజెంటులవద్ద కాదు.

నిర్దిష్ట ప్రాంతంలో ఒకే సహకార సంఘం ఏర్పాటు చేయుట మంచిది. సహకారసంఘాలలో నేతగాండ్ర సహకారసంఘముల వస్త్రాలుగూడా విక్రయించుట ప్రోత్సహించవలెను.

క్రొత్తగ ఏర్పడిన సహకారసంఘాలకు యుద్ధం ముగిసేవరకు లేదా ఆరేండ్లవరకు ఆడిటింగుసుము ప్రభుత్వంవారు పుచ్చుకోరాదు. అంతకాలంవరకు క్రొత్తగ ఏర్పడిన సంఘాలకు ప్రభుత్వంవారు లేక మున్సిపాలిటీవారు రూ 3000 వడ్డీలేని బుణమియ్యవలెను. వంట సామానుగూడ సహకారసంఘాలలో విక్రయించుటకు ఏర్పాటు చేయాలి. సహకారసంఘాలు వస్తువిక్రయం పన్ను చెల్లింపవలసరం లేకుండాచేయాలి.

రాష్ట్రీయ కొనుగోలు సంఘం నిర్మాణ విధానం తయారు చేయుటకును, యీ సభలో తీర్మానాలు అమలు జరుపుటకును ఎస్. కె. యజ్ఞనారాయణయ్యగారు కన్వీనరుగా కమిటీ ఏర్పాటు చేయబడెను.

కడపవార్త - ఒకనవరణ

కడప, జూలై 6:—

ఈనెల 1 తేది పత్రికలో ఆయుర్వేద వైద్యులు శ్రీ గాజులపల్లె వీరభద్రరావుగారు మరణించినట్లు పొరపాటున ప్రకటింపబడెను. చనిపోయినది నరీశోట వీరభద్రయ్యగారు. ఈ పొరపాటును కెతయు విచారించుచున్నాము. (సం. అ. ప.)

ధాన్యం బియ్యం పప్పుల రవాణా

పరిమితులు పొందవలెను

మదరాసు, జూలై 6:—

ధాన్యం, బియ్యం, నూకలు వాటిలోనుండి వచ్చు అటుకులు, పిండి, చోళ్లు, కందులు, రాగి, కొర్రలు వాటిపిండి, కందులు పెసలు శనగలు, ఉలవలు వాటిపప్పులు, ఒక జిల్లానుండి ఇంకో జిల్లాకు అనుమతి లేనిది రవాణా చేయుగూడదని నేటిలు ప్రభుత్వము కమిషనరుగారు జూలు 1 వ తేదీ నుండి ఉత్తరువు చేసిరి. అనుమతులు కమిషనరుగారి, గ్రామము పర్యటించు అధికారి వద్దగాని, కొయధాన్యాలకు జిల్లాకలక్టరు వద్దగాని బయలువచ్చును. జిల్లాలో ఒకభాగం నుండి ఇంకోభాగానికి రవాణాకు రైలువాళ్లు సరుపాయాలు యివ్వకున్నను యితర విధంగా రవాణా చేసుకోవచ్చును. స్వంత ఉపయోగానికి యిదివరకువలెనే కొన్ని నియమాలపై భూములున్నవారు స్వంతధాన్యం బియ్యం తెప్పించుకోవచ్చును.

త్వరలో బియ్యంకరువు తీరును

మదరాసు, జూలై 7:—

మదరాసు కలక్టరు టి. భాస్కరరావు నాయుడుగారు నిన్న సాయంకాలం లాలీ హాలులో మహమ్మదీయ హోటల్సు సంఘం ప్రారంభోపన్యాసం ఒసంగుచు, మదరాసునకు దక్షిణజిల్లాలనుండి బియ్యం వస్తున్నవనియు, శనివారంనాడే కొద్దిగ వచ్చినవనియు, పది పదిహేను రోజులలో యిబ్బందిపోయి తొలగిపోవునని యును చెప్పిరి. ప్రజలు కొందరు మందు దొరకవేమో నన భయంతో ఎక్కువగ కొని దాచుకుంటున్నారనియు, లేదనింపు వస్తుందని భయపడుచు దాచుకొంటున్నారనియు యిది వరకు కన్న యిపుడు అనుదినం ఎక్కువ బస్తాలు విక్రయిస్తున్నారనియు చెప్పిరి. వచ్చే వారంనుండి అధికంగా 50 మంది వర్తకులకు బియ్యం సప్లయిచేస్తామనిరి. కొందరు వర్తకులు పదిబస్తాలు కొని 5 బస్తాలు ఎక్కువధరకు ధనికులకు అమ్మి, మిగిలినవి కొద్దికొద్దిగ పేదవారికి విక్రయిస్తున్నారనిరి. చిల్లర దుకాణాలకు, చవుకధర దుకాణాలకు యికముందు ఎక్కువ సప్లయి చేస్తామనిరి.

నిన్న ఉదయం రాయపేటలో ఒక చవుకధర దుకాణం కలక్టరుగారు తెరచిరి.

నేడుదయం ఎలిఫెంటు గేటువద్ద ఒక చవుకధర దుకాణాన్ని తెరచిరి.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూలై 7:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)		
క్రొత్తరకం పెద్దకాయ ఆఫీసురకం		
,, ,, ,,	89-0-0	90-0-0
తేరుసెనగమూసె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు		
గలది 1-కి చెక్కురకం		స్టాకులేదు
ఎక్సుపెల్లర్		185-0-0
పెంకాయమూసె 88 పౌనులు గల		
దబ్బా 1-కి		17-4-9
అమునము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు		
వర్ ఇంగ్లీషు కాండి 500 పౌ		
నులు గలది 1-శరకం		220-0-0
చక్కెర		
కాన్పూరు	42-9 3	44-15-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 7:—		1-0 Ko.
పవరను 1-కి	(లోకు ధర)	59-12-0
పవరను 1-కి	(చిల్లర ధర)	60-0-0
పెట్లా బంగారు	(తులం)	85-0-0
గోల్డు మూసా తులము 1-కి		84-4-0
నీమువెండి తులము 100-కి (కిలో)		126-0-0
వెండి తులం	1-కి	1-5-0

అఖిల భారత వాతావరణం

పూనా, జూలై 7:—

	(1)	(2)	(3)
(1) అత్యధిక (2) అల్పోష్ణములు (3) కడచిన 24 గంటలలో వానబడ్డ వివరాలు జూలై 3 వ తేదీ ఉదయం 8 గంటల వరకు లెక్కలు దినపత్రికటింప బడియున్నది.			
అలహాబాదు	107	79	0
బొంబాయి	90	81	0
కలకత్తా	90	77	0
కాన్పూరు	107	76	0
కటకం	95	78	0
డార్జిలింగ్	59	54	4.9
ఢిల్లీ	104	77	0
జైపూరు	98	72	0
జధోబాబాద్	115	84	0
కరాచి	90	83	0
లాహోరు	107	72	0
లక్నో	108	75	0
మదరాసు	98	82	0
నాగపూరు	104	82	0
పాట్నా	98	77	0
పెషావరు	105	75	0
షిలాంగ్	71	65	1.5
సిమ్లా	75	63	0

"నోట్ల చెలామణి ఎక్కువ చేయరాదు"

డ. ఇ. వాణిజ్య సంఘ సూచనలపై ప్రభుత్వోద్యోగి సలహా

మదరాసు, జూలై 5:—

నోట్ల చెలామణి తగ్గించుటకు అనుకూలపరిస్థితు లేర్పరుచ, ఇండియా ప్రభుత్వమువారిచే ప్రత్యేకముగా నియమింపబడిన ఉద్యోగి డా॥ నియోగిగారు నిన్న సాయంకాలం వ. ఇ వాణిజ్యసంఘ సభ్యులతో ఆర్థికవిషయముల గూర్చి చర్చించిరి. అనేక విషయముల గూర్చి చర్చ జరిగెను సరకు తగినంత లేక, కోట్ల ముద్రణ యెక్కువ చేసి దబ్బు చెలామణి యెక్కువగుటచే ధరలు విపరీతంగా పెరిగినవనియు, ప్రపంచములో ఒక మూల బంగారం స్టెర్లింగు నిలవయుండుచున్న, ఇంకో మూల కాగితాల ద్రవ్యం నిలవయుండునన్నవనియు, రూ 800 కోట్ల కాగితాల ద్రవ్యం చెలామణిలో ఉపసంహరించి, స్టెర్లింగు నిలవలతో ఇండియాలోనున్న విదేశీ పెట్టుబడినంతా ప్రభుత్వంవారు కొనవలెనని, వాణిజ్య సంఘంవారు సూచించిరి.

డా॥ నియోగిగారు బదులు చెప్పుచు, తాను ప్రజాభిప్రాయం తెలుసుకొనుటకై వచ్చితినియు, 700 కోట్ల ద్రవ్యం విక్రయించి కాని అంతా చెలామణిలో లేదనియు కరెన్సీనోట్లు బ్యాంకులలోనే మూతబడియున్నవనియు, ప్రజలలో నమ్మకం కలిగించుటకు, వారి అభిప్రాయం తెలుసుకొనుటకే తాను వచ్చితినని యును చెప్పిరి. దేశీయ సంస్థానాల సహకారంతో 150 కోట్ల నోట్ల ద్రవ్యమును ఉపసంహరించవచ్చునని యును, రాబోవేస్తు మిగిలిన 150 కోట్లు ఉపసంహరించవచ్చునని యును డా॥ నియోగిగారు సూచించిరి. యుద్ధానంతరం విదేశాలలో యుద్ధాలు కొనుటకు యితర పరిక్రమ కొనగోలులకు అవసరపడుచుండుట వలన స్టెర్లింగు నిలవను వాడుక చేయబడుచు కనుక చిక్కుండదని చెప్పిరి. వాణిజ్య సంఘంవారు గావించిన సూచనలన్ని అధికారులకు తెలియజేయనగరి.

ఎం. యు. యు. సి. సోకి

మదరాసు, జూలై 7:—

పై పందెములో మొన్న పాయింట్లు మదరాసు మెడికలు కాలేజి జట్టు మదరాసు క్రికెటర్లు జట్టుకు 1.0 గోలుతో జయించెను.

సరాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎస్‌ప్లనేడ్, - - మద్రాసు.

వేజీలు **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

1168

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగణములు, గొప్పఔషధయోగములు సవివరైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మీమే భరించి పుస్తకము పంపుదును. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసికి

పరిరక్షితమైన శరీరమునగా ఆరోగ్యముగా నుండుట

మీ శరీరములో కి కి దచ్చినప్పుడు అతిశీఘ్రనముగా నుండుడు. ఉల్లాసము పోయి యేమీ చేయజాలకుందురు. అతి మలబద్ధము తలనొప్పులు, చన్నదిన్న జ్వరములు రేయుచు. అప్పుడు మీకు, వాటర్‌బరీస్ కాంపౌండు యొక్క ఉపయోగ గుణము లావశ్యకము. అది మీ ఆకలిని వృద్ధిచేసి, శరీరము సంతోషము బలపర్చి, కైత్యము చేయకుండా కాపాడి, యౌవన వంతులుగా చేయును. మంచి ఆరోగ్యమును నేటికుంతో అనుదినము వాటర్‌బరీస్ సేవింపుట ప్రారంభింపుడు.

వాటర్‌బరీస్ కాంపౌండు

మిమ్ముల ఆరోగ్యవంతులుగా నుంచును.

ఏడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

ఏడుదినములలో యౌవన వీర్యశక్తులను పొందుట ఒక వింతయైన విషయము. అయితే యీ కాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినమునుండి మీలో క్రొత్త బలము కలిగినట్లు తెలియును. ఏడవ దినము పరిపూర్ణారోగ్యమును బలమును పొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి సేవించుటకు మరొకటి పైపూతకు. యీరెండు మందులకును "రేజూవిన్".

ఈ మందును మొట్టమొదట సేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి గలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు వీర్యశక్తి బలము చేకూరును.

పై మందులకు యింకను అనేకవిధములైన గొప్పసుగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీనిని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. "మా "రేజూవిన్" ఒకవారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదువాపసు తీసికొనుము అని గ్యారంటీ యిచ్చెదము.

ఏడురోజుల మందుదెల రూ. 5/- తపాలఖర్చు రు 0-10-0 ప్రత్యేకం.

గమనిక:—ఆహారనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇ